# కుంభోత్సవ ఏర్పాట్లపై.. సన్నాహక సమావేశం



**శ్రీశైలం ప్రాజెక్టు,ఏప్రిల్06,ప్రభాతవార్త**
ఏప్రిల్ 15వ తేదిన శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరుగనున్నది.ఆదివారంనాడు శ్రీశైలదేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు ఆధ్యక్షతన దేవస్థానం వైధిక సిబ్బంది, శాఖాధిపతులు,అన్ని విభాగాల పర్యవేక్షకులతోపాటు స్థానిక తహశీల్దార్ కె.వి.శ్రీనివాసులు,స్థానిక సర్కిల్ఇన్స్ పెక్టర్ ప్రసాదరావు,తదితరులతో సన్నాహక సమావేశం పరిపాలన భవనంలో నిర్వహించడం జరిగింది.సాత్వికబలిగా గుమ్మడికాయలు, కొబ్బరికాయలు,నిమ్మకాయలు,అన్నరాశిని సమర్పించేందుకు ఈ వార్షిక కుంభోత్సవం జరిపించబడుతోంది.ఈ సందర్భంగా ఈఓ యం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా కుంభోత్సవంలో ఆయా కైంకర్యాలన్నిటిని పరిపూర్ణంగా జరిపించాలని వైధిక సిబ్బందికి సూచించారు. కుంభోత్సవం రోజు సాయంకాలం అమ్మవారి దర్శనాల సమయంలో భక్తులు రద్దీ ఎక్కువగా ఉంటుందని,ఈ సమయాన క్యూలైన్లలో తొక్కిసలాట లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని దేవస్థాన భద్రతా విభాగపు పర్యవేక్షకులను ఆదేశించారు. కుంభోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయ మెట్లమార్గంలో అదనపు క్యూలైన్లను ఏర్పాటు చేయాలని ఈఈ నరసింహారెడ్డిని ఆదేశించారు. క్యూలైన్ల నిర్వహణా ప్రణాళికబద్దంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంచానీయ సంఘటనలు జరుగకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. దేవదాయ చట్టమును అనుసరించి క్షేత్రపరిదిలో జంతు మరియు పక్షి బలులు మరియు జీవహింస పూర్తిగా నిషేంద చడం జరిగిందన్నారు.అందుకే పక్షి మరియు జంతుబలుల నిషేదానికి అవసరమగు అన్ని చర్యలను చేపట్టాలని,నిషేదం అమలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ విషయమై భక్తులకు కూడా తగిన అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రపరిదిలో ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని విధులను నిర్వహించలన్నారు.ఇక కుంభోత్సవం సందర్భంగా శ్రీశైలంప్రాజెక్టులో కుంభోత్సవం ముందురోజున మరియు కుంభోత్సవం రోజు మధ్యం అమ్మకాలను నిలిపివేసేందుకు తగు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించాలని కూడా సమావేశంలో నిర్ణయించడం జరిగింది.

## శ్రీరామనవమి వేడుకల్లో రాజ్యసభ మాజీ సభ్యుడు.. టీజీ వెంకటేష్ దంపతులు





**కర్నూలు విద్య, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**
శ్రీరామనవమి సందర్భంగా సంకల్పాగ్ నందు నూనతంగా నిర్మించిన సీతారామాలయం నందు రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ దంపతులు మరియు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ దంపతులు పూజలు ప్రారంభిం చారు. పవిత్ర తుంగభద్రనది తీరాన స్థానిక సంకల్బాగ్ నందు టీజీ వెంకటేష్, టీజీ రాజ్యలక్ష్మి దంపతులు, టీజీ భరత్, టీజీ శిల్ప దంపతులు ప్రజల కొరకు నూతనంగా నిర్మించిన శ్రీసీతారామాలయం నందు శ్రీరామనవమి పండుగ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 10,11,12 తేదిల్లో జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో భారీగా జరగనుంది. ఈముగింపు కార్యక్రమానికి ప్రజలందరు భారీ సంఖ్యలో పాల్గొని భగవంతుని కటాక్షాన్ని ఆశీస్సులను పొందాలని టీజీవి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# బనగానపల్లెలో అంగరంగ వైభవంగా.. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం..!

- మంత్రి బీసీ దంపతుల చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం
- కళ్యాణోత్సవానికి హాజరైన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా
- రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి - మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి





**బనగానపల్లెరూరల్, ఏప్రిల్6, ప్రభాతవార్త:**
పితృ వాఖ్య పరిపాలకుడు, ఏకపత్నివ్రతుడు, కష్టాలకు ఎదురొడ్డి నిలిచిన మహనీయుడు, అయోధ్యను ఏలిన శ్రీరామ చంద్రుడని రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఎన్ని యుగాలు గడిచినా శ్రీరాముడి జీవితం సర్వదా ఆదర్శప్రాయం, ఒకే మాట, ఒకే బాణం, ఒకే సహధర్మచారిణి ఇదే రాముడి విధానం అందరికి ఆచరణీయమని మంత్రి బీసీ పేర్కొన్నారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆ శ్రీరామచంద్రుడిని కోరుకున్నారు. ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి దంపతులు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా, కన్నులవిందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ ఆధిరాజ్ సింగ్ రాణా, నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ మహోత్సవానికి బనగానపల్లె వ్యాప్తంగా తరలివచ్చిన భారీ జనసందోహం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించి భక్తి శ్రద్దలతో తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఇందులో భాగంగానే మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో అక్కడికి వచ్చిన భక్తులకు పెద్దఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు బీసీ మనోహర్‌రెడ్డి, మంత్రి సోదరుడు బీసీ రామనాథరెడ్డి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, బీసీ మదనభూపాల్‌రెడ్డి, వెంకటాపురం టీడీపీ నాయకులు ఆర్.అమర్‌నాథరెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డి, పాతపాడు సంగు శంకేశ్వరరెడ్డి, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, టీచర్ నాగరాజు, తలారి తిరుమలయ్య, కోడి నాగేష్ బాబు, నుసి విష్ణువర్దన్‌రెడ్డి, బొబ్బల గోపాల్‌రెడ్డి, బొబ్బల రామమద్దిలేటిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాముని పాలనే.. మా ఎన్డీయే ప్రభుత్వ పాలన

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**
శ్రీరాముని పాలన ఏవిధంగా ఉంటుందో అదేవిధంగా ఎన్డీయే ప్రభుత్వ పాలన ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకొని నగరంలోని ఆలయాలను ఆయన సందర్శించారు. లేబర్ కాలనీ, కప్పాల్‌నగర్, వెంకటరమణ కాలనీ, సీతారాం నగర్, శ్రీరాం నగర్, ఆరోరా నగర్, బిర్లా గడ్డ, బుధవారపేట, బాబుజీ నగర్, దండగేరి రాంబోట్ల దేవాలయం, జోహరాపురం, కొత్తపేట ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించి సీతారాముల కళ్యాణం సందర్భంగా నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు.ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చి రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు తమప్రభుత్వంపై రాములవారి ఆశీస్సులు ఉండాలన్నారు. అయోధ్యలో రాముని ఆలయం నిర్మాణం పూర్తి అయిన ఈతరంలో మనం పుట్టడం మన అదృష్టమన్నారు.





# మచ్చలేని వ్యక్తి.. ప్రధాని మోడీ

: దేశంలో అవినీతి లేని పార్టీ బిజెపి.
: రాష్ట్రంలో అవినీతి లేని నియోజకవర్గంగా ఆదోని తీర్చిదిద్దాం.
: ఎవరైనా లంచం అడిగితే 1064 ఫోన్ చేయండి.
: మిగతా పని నేను చూసుకుంటా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోని ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**
దేశంలో మూడోసారిగా ప్రధాని అయిన నరేంద్ర మోడీ మచ్చలేని నాయకుడని దేశంలో అవినీతి లేని పార్టీ బిజెపి అంతకుముందు ఆదోని పట్టణ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని మంగళ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి ఏరియా హాస్పిటల్ దగ్గర వరకు శోభ యాత్ర నిర్వహించారు బీమాస్ సర్కిల్ నందు బిజెపి జండా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి పార్టీ అని భారతదేశంలో 1569 మంది ఎమ్మెల్యేలు 240 మంది ఎంపీలు ఇరవై ఒక్క మంది ముఖ్యమంత్రిలు ఉన్న అతి పెద్ద పార్టీ బిజెపిని అన్నారు. ఆదోని నియోజకవర్గంలో 46 వేల మంది బిజెపి సభ్యత్వం ఉంది అన్నారు.బిజెపి పార్టీ ఆ మతం ఈ మతం పార్టీ కాదు అని అన్ని మతాల పార్టీ అని అన్నారు. ఆదోని ప్రజలు నన్ను నమ్మి ఓటేసినందుకు ఆదోని అభివృద్ధి కోసం రోజుకు 12 గంటలు పని చేస్తున్నానని ఎన్నికల ముందు ఆయన ఎక్కడ ఉంటాడు ఎప్పుడు ఉంటాడు అన్నారు ఆదోని ప్రజల గుండెల్లో పాతుకుపోయానని ఆదోని అభివృద్ధి లక్ష్యంగా ఎనిమిది నెలలలో ఆదోని అభివృద్ధి కోసం 190 అభ్యర్థనలను సంబంధిత శాఖ మంత్రులకు అభ్యర్థులను రాశానన్నారు నేను ఎమ్మెల్యేగా గెలిచి వెంటనే ముందుగా రామ్ జిల్ల చెరువు పూడిక తీసి ఆదోని ప్రజానీకానికి నీటి దాహం తీర్చేందుకు శుభ్రపరిచి నీటిని ఏర్పరిచామని 43 సీసీ రోడ్లను విద్యార్థినిలకు హాస్టల్లో విద్యార్థులకు అదనపు గదులను ఏర్పాటు చేశామన్నారు రాష్ట్రంలోనే అవినీతి లేని నియోజకవర్గంగా ఆదోని అవినీతి తీర్చిదిద్దుతానని అసెంబ్లీలో మాట్లాడానని అందుకోసం అవినీతి లేని నియోజకవర్గం ఆదోని ని మార్చుదామని ఎవరైనా అధికారులు లంచమని అడిగితే చంప చల్లు మనిపించాలని అదేవిధంగా అవినీతినిరోధక శాఖ టోల్ ఫ్రీ 1064 ఫోన్ చేస్తే మిగతా పని నేను చూసుకుంటానని అన్నారు.నేను ఎమ్మెల్యేగా అయి కేవలం ఎనిమిది నెలలు మాత్రమే అయ్యిందని ఆదోని ప్రజలు నా పైన పెట్టుకున్న నమ్మకాన్ని ఇంకా ముందు ముందు అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆరోగ్యమే మహాభాగ్యం..! మాండ్ర,ఎమ్మెల్యే

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**
వైద్య ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, పేదలకు వైద్య సేవలందిచడంలో ముందుందని, ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు పాటించాలని, కొన్ని అలవాట్లకు దూరంగా వుండాలని, వయస్సు పైబడి వారు రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేయించుకోవాలని టిడిపి నంద్యాల నియోజక వర్గం ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి నందికొట్కూరు నియోజక వర్గం ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్యులు అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని తరిగోపుల గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బచ్చు జానకిరాం పౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ రవీంద్రబాబు, డాక్టర్ సాయివాణిల సహకారంతో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హెస్కూల్లో కాన్సర్‌పై అవగాహన సదస్సు, హెచ్‌పివి వాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా హాజరైన మాండ్ర,గౌరు, ఎమ్మెల్యేలు బాల బాలికల కోసం నూతనంగా నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మన ఆరోగ్యం.. మన భాద్యత. మన ఆరోగ్యాన్ని రక్షించడం కోసం ఎవ్వరో వచ్చి.. ఏదో చేయరని, ఆరోగ్య సంరక్షణలో కీలకమైంది మన జీవన శైలి అని అన్నారు. మానసిక వ్యాధులను ముందుగానే గుర్తించి వైద్యం చేయించుకోవాలన్నారు. జీవితంలో ఒత్తిళ్లు, ఒడిదుడుకులు సహజమని సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి విద్యాసంస్థల అధినేత పుల్లయ్య,సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ లక్ష్మినారాయణ, సీనియర్ టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మెన్ వీరం ప్రసాదరెడ్డి,యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, శ్రీరంగ నాదస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ మందడి నారాయణరెడ్డి, దొరబాబురెడ్డి, రమేష్‌రెడ్డి,నారాపరెడ్డి,జంగాల పెద్దన్న,రవి యాదవ్, కోట్ల నారాయణరెడ్డి, రవికాంత్, వీరారెడ్డి, లక్ష్మణగౌడు,మహబూబ్ ఉశేన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేటు హాస్పిటల్స్‌పై.. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా.. పట్టించుకోని అధికారులు..!




- వారానికి రెండు హాస్పిటల్స్‌పై.. ఫిర్యాదులు
- ముఖ్యంగా ఆరోగ్యశ్రీ అంటే అసలు పట్టించుకోరు



కర్నూలు లో గల ప్రైవేట్ హాస్పిటల్స్‌లో రోజుకు ఎంతో మంది రోగులు వాళ్ల అనారోగ్యం రిత్య ప్రైవేట్ హాస్పిటల్స్ కు వస్తూ పోతూ ఉంటారు వీరిలో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వాళ్లు చాలా ఎక్కువ. ఆర్ఎంపీ ల పై ఆధారపడి హాస్పిటల్స్ కు చికిత్స నిమిత్తం వస్తూ ఉంటారు ఆర్ఎంపీలు చెప్పే కల్లబొల్లి మాటలకు పల్లెటూరు నుంచి వచ్చే వాళ్ళు తెలియక చాలామంది మోసపోయి ఫలానా ప్రైవేట్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ ఉంది మనకు వర్తిస్తుంది అని ఆర్ఎంపీలు చెప్తే విని వచ్చి అక్కడ చికిత్స తీసుకొని అడ్మిషన్లు అవుతుంటారు. అయితే ఇక్కడే ఆర్ ఎం పి లు మరియు హాస్పిటల్ యాజమాన్యం రోగులను బురిడీ కొట్టిస్తున్న విషయం తెలుసుకోలేక పోతున్నారు

**కర్నూలు హాస్పిటల్స్ ఏప్రిల్6, ప్రభాతవార్త :**
ఇలా రోగులను తీసుకొని వస్తున్నందుకు రోగులు వైద్యం కొరకు కట్టే డబ్బులు ఆర్ఎంపీలకు అడ్మిషన్స్‌పై 30 శాతం ఆపరేషన్ పై 25 శాతం టెస్టుల పై నుంచి 50 శాతం నుండి 70 శాతం డబ్బులు వస్తాయన్న విషయం వాళ్లకు తెలియదు అయినా సరే వారి మాటలనే నమ్మి జబ్బులు నయం అయితే మంచిది అని అడ్మిషన్ అవుతుంటారు ,ఇలా అడ్మిషన్ అయిన మొదటి రోజు ఆరోగ్యశ్రీ రావడం టైం పడుతుందని అంత లోపల రోగి చికిత్స అందిస్తాం సీరియస్ గా ఉంది అని అడ్మిషన్ అయితే కానీ ఆరోగ్య శ్రీ రాదు అని అడ్మిషన్ చేసుకుంటారు అలాగే రోగుల నుండి కొంత డబ్బులు హాస్పిటల్ కు డిపాజిట్ చేయమని ఆర్ఎంపీల ద్వారా చెప్పిస్తారు .ఆరోగ్యశ్రీ వచ్చాక మళ్లీ మనకు ఇస్తారు అని చెబుతారు రెండు మూడు రోజుల తర్వాత ఆరోగ్యశ్రీ వచ్చింది కానీ దానికి అంత డబ్బులు రాలేదు.. దాంట్లో వచ్చే డబ్బులకు మీకు చేయాల్సిన సర్జరీలుకు సరిపోదు కాబట్టి మరీ ఒక 30 వేల నుంచి 50 వేల మధ్యలో డిపాజిట్ చేస్తే మెరుగైన వైద్యం అందిస్తామని వారికి నమ్మ పలుకుతారు మీ కుటుంబ సభ్యులంతా కలిసి చర్చించుకుని మీరు ఒక నిర్ణయానికి వస్తే రేపు డాక్టర్‌ను సిద్ధం చేస్తాం.. ఆపరేషన్ చేద్దాం అని అంటారు. కొన్ని రకాల జబ్బులకు ఆపరేషన్ టైంలో మధ్యలో ఆరోగ్యశ్రీ లో వచ్చే పరికరాలు, కళ్ళలో వేసే లెన్స్, విరిగిన ఎముకలకు వేసే రాడ్ల ,నిమిత్తం గుండెకు వేసే స్టంట్ల నిమిత్తం ,అవి సరిగా ఉండవని మంచివి కావాలంటే ఇంకా కొంచెం డబ్బులు...

• వివరాలు 2లో

## శ్రీగిరిలో వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం..!



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్6,ప్రభాతవార్త**



శ్రీరామనవమిని పురస్కరించుకోని ఆదివారంనాడు శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో దేవస్థానం అనుబంద దేవాలయమైన శ్రీప్రసన్నాంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని రామాలయములో శ్రీసీతారామస్వామివార్ల కల్యాణమహోత్సవం జరిపించబడింది. కాగా ఉత్సవాన్ని పురస్కరించుకోని ఈ ఉదయం సీతారాములవారికి,ఆంజనేయస్వామివారికి విశేష పూజాదికాలు జరపించబడ్డాయి.తరువాత ఉదయం సీతారాముల కల్యాణోత్సవం జరిపించబడింది.ఈ కల్యాణమహోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు జరగకుండా ఉండాలని,దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు,మొదలైనవి జరగకుండా ఉండాలని,ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు,వేదపండితులు లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ సంకల్పం పఠించబడింది.తరువాత కల్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం వృద్ధి,అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవచనం జరిపించబడింది.ఆ తరువాత కంకణపూజ, కంకణధారణ, యజ్ఞోపవీతపూజ, యజ్ఞోపవీతధారణ, నూతన వస్త్ర సమర్పణ,వరపూజ,ప్రవర పఠన,గౌరీపూజ, మాంగల్యపూజ,శ్రీసీతాదేవివారికి మాంగల్యధారణ,తలంబ్రాలు మొదలైన కార్యక్రమాలతో సంప్రదాయ బద్దంగా సీతారామ కల్యాణం జరిపించబడింది.కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయబడ్డాయి.ఈ కల్యాణోత్సవంలో కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు,ఏఈఓ ఎం.హరిదాసు,పర్యవేక్షకులు కె.అయ్యన్న, అర్చకస్వాములు,వేదపండింతులు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- భారతీయుల హక్కుల కోసమే బీజేపీ ఆవిర్భావం



**బేతంచెర్ల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన మంత్రి నెహ్రూ మైనార్టీలకు మాత్రమే ప్రత్యేక హక్కులను కల్పిస్తూ మిగిలిన వారికి చేస్తున్న అన్యాయాన్ని అరికట్టేందుకే బీజేపీ ఆవిర్భవించిందని డోన్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ సంధ్య వెంకటరమణ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం బేతంచెర్ల పాతబస్టాండ్ నందు పట్టణ అధ్యక్షులు అశ్వర్ధనారాయణ, మండల అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందరు కలిసి పోరాడి 1947లో స్వాతంత్ర్యాన్ని సంపాదించడం జరిగిందన్నారు. అయితే కాంగ్రెస్‌కు పార్టీకి చెందిన అప్పటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కేవలం మైనార్టీ వర్గాలకు మాత్రమే ప్రాధాన్యత కల్పించడం పట్ల క్యాబినెట్ మంత్రిగా ఉన్న శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ విభేదించి బయటకు రావడం జరిగిందన్నారు. అనంతరం సంఘ్‌పరివార్‌తో చర్చలు జరిపి బీజేపీ పార్టీకి బీజం వేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల హక్కుల సాధన కోసం పోరాటం మొదలెట్టి నేడు అధికారం చేపట్టి ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో వికసిత భారత్ భారత్ వైపు ప్రపంచ దేశాలు చూసే విధంగా అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. భవిష్యత్తులోను భారతదేశానికి బీజేపీ ముక్కాలిగా పనిచేస్తుందని అన్ని వర్గాలు అందుకు కలిసిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ ఆధ్వర్యంలో పానకం పంపిణీ చేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, ధార్మిక సంఘాల నాయకులు నాగమోహన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది నందిపల్లె నారాయణ, శ్యామ్‌కుమార్, కన్యాకుమారి, జనసేన నాయకుడు మధు, బాలరాజు, అధిక సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు హాస్పిటల్స్‌పై.. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా.. పట్టించుకోని అధికారులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కట్టాలని అడుగుతారు. ఆ సమయంలో వారికి గత్యంతరం లేక డబ్బులు కట్టి ఆపరేషన్ కొనసాగించుకుంటారు. ఆరోగ్యశ్రీ లో ఇలానే ఉంటుందేమో అని ఇలా అధికంగా డబ్బులు వసూలు చేస్తే ఎవరికైనా చెప్పాలనే ఆలోచన కూడా రాకుండా చేస్తారు, కానీ ఆరోగ్య శ్రీ అధికారులు ,టీం లీడర్లు తరచుగా తనిఖీలు చేస్తే ఇలాంటి మోసాలు బయటపడే అవకాశాలు మెండుగా ప్రతి ఆరోగ్యశ్రీ హాస్పిటల్ లో కనపడతాయి కానీ ఆరోగ్య శ్రీ అధికారికి వారి టీం లీడర్ల కు భారీ స్థాయిలో ప్రతి నెల మామూళ్ల అందుతున్నాయనే ఆరోపణలు ఎక్కువగా ఆసుపత్రి వర్గాల్లో వినిపిస్తుంటాయి ఒకవేళ ఎవరైనా ధైర్యం చేసి ఫిర్యాదు చేసిన సరే మేము చూసుకుంటాం అంటారు కానీ ఆస్పత్రి యాజమాన్యంతో అనుగుణంగా నడుచుకోవడంలో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు డిసి ఎంత విధేయతగా ఉన్నారో వచ్చిన ఫిర్యాదులలో బాధితులకు జరిగిన న్యాయమే తెలుస్తుంది ఇక జిల్లా విషయానికి వస్తే దాదాపు 60 కి పైగా ఆరోగ్యశ్రీ ఆసుపత్రిలో ఉన్నాయి వీటి తనిఖీలకు ఎప్పుడు వెళ్లినా తూతూ మంత్రంగా ముందుగానే యాజమాన్యాలకు తనిఖీలకు వస్తున్నారు అప్రమత్తం చేసి ఫిర్యాదు చేయకుండా చూసుకోవలసిన బాధ్యత మీదే అంటూ వాళ్ళ కిందిస్థాయి ఉద్యోగులతో చెప్పించుకుని వెళ్లడం దీంతో అక్కడ రోగులు ఆసుపత్రి యాజమాన్యం ఆరోగ్యశ్రీ కింద డబ్బులు తీసుకుంటున్నట్లు అధికారులకు చెబితే డిశ్చార్జి చేస్తారేమో వైద్యం సరిగ్గా చేయరేమో లేకపోతే వేరే ఇతర కారణాలు చూపి ఆరోగ్యశ్రీ రద్దు అవుతుందేమో అని భయంతో భయంతో పేషెంట్ అటెండర్లు ఆరోగ్యశ్రీ అధికారులకు ఏమి చెప్పకుండా ప్రైవేట్ ఆస్పత్రులు మేనేజ్ చేస్తారు ఇన్సూరెన్స్ కానీ ఆరోగ్యశ్రీ నుంచి ఎవరన్నా అధికారులు వచ్చారంటే వారికి మామూలు ఇవ్వాల అని చెప్పి పదివేల నుండి 50 వేల వరకు ఆస్పత్రి యొక్క పడకలను బట్టి వసూలు చేస్తూ ఉంటారు ఇట్లా వసూలు చేసిన డబ్బులను టీం లీడర్ల సహాయంతో ఆఫీసుకు చేరవేస్తుంటారు గతంలో ఆరోగ్యశ్రీ అనుమతి కోసం గత కొన్ని రోజుల కిందట ఒక హాస్పిటల్ నుండి రెండు లక్షలు వసూలు చేసినట్టు పేపర్లో కూడా ప్రచురితమైంది దీనికి సంబంధించి ఎటువంటి ఎంక్వయిరీ కానీ ఎటువంటి సంజాయిషీ కానీ ఎవరు చెప్పలేదు అంటే ఇందులో వాస్తవాలు ఉన్నాయనే అనుకోవచ్చా ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఆరోగ్యశ్రీ అధికారుల పై చర్యలు తీసుకోవాలని ప్రవేట్ హాస్పిటల్ లో అటువంటివి జరగకుండా చూసుకోవాలని ప్రజలకు సరైన వైద్యం అందించేలా చూడాలని రోగులు కోరుకుంటున్నారు

# బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**దేవనకొండ, ఏప్రిల్06; ప్రభాతవార్త;**

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో గత నెలలో విద్యుత్‌షాక్‌కు గురై గిరిపోగు ప్రతాప్ అనే యువకుడు మృతిచెందాడు. ఆదివారం విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బూత్ కన్వీనర్ కొత్తకాపు మధుసూదన్‌రెడ్డి రూ.10 వేలు, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి తెర్నేకల్ సురేంద్రరెడ్డి రూ.10 వేలు, గ్రామ సర్పంచ్ ఎం.అరుణ్‌కుమార్ రూ.10 వేలు చొప్పున అందజేశారు. మొత్తం రూ.30 వేలను అందజేశారు. బాధితా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోదరుడు సునీల్‌కుమార్, ఉప సర్పంచ్ భర్త బెల్ ఈరన్న, ఎంపీటీసీ నామాల శ్రీను, మాజీ ఎంపీటీసీ చాప ఈరన్న, కేజీ పురుషోత్తంరెడ్డి, యేసేపు నాగన్న, చంటి, బొబ్బే రాజశేఖర్, శివ, చాకలి బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..

- వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

**కౌతాళం, ఏప్రిల్06, ప్రభాతవార్త;** కౌతాళం మండలంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంఅ కౌతాళంలోని రామాలయంలోనూ, త్రిలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ నిర్వాహకులు అందంగా సీతారాములను ముస్తాబు చేశారు. స్వాగత తోరణాలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేడుకల సందర్భంగా భక్తులు భారీగా ఆలయాలకు తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. రామాలయంలో పూజలు నిర్వహించి తదనంతరం త్రిలింగేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణణ కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం బాజాభజంత్రీలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం జరిగింది. సాయంకాలం పురవీధుల్లో పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రధాన అర్చకులు నరసప్ప భక్తులకు మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందజేఆరు. ఈ కార్యక్రమంలో పెద్దలు ప్రహ్లాద ఆచారి, మారుతిమోహన్, నరసారెడ్డి, సర్పంచ్ పాల్‌దినకర్, భజరంగదళ్ మండలాధ్యక్షుడు నరేష్, ఆర్‌ఎస్‌ఎస్ శివకుమార్, పరమేష్, కర్లింగ, రాఘవరెడ్డి, శ్రీధర్, అంజి, ఉమాపతి, నవీన్, నాగరాజు, కౌతాళం గ్రామ భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశరు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**నందికొట్కూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీ రిజర్వేన్లు 25శాతం పెంచాలని, క్రిమిలేరు రద్దు చేయాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల వర్కింగ్ ప్రసిడెంట్ గోన నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక మాలమహానాడు కార్యాలయంలో అఖిల భారత మాల సంఘాల జేఏసి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మే 26న నందిఇకొట్కూరులో జరిగే మాలల ఆత్మ గౌరవ సభను అందరు విజయవంతం చేయాలని, ఎస్టీ ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దళిత వారి అభివృద్ధికి ఖర్చు చేయాలలని ఆయన తెలిపారు. మాలలను బి చేర్చాలని క్రిమిలుర్‌ను రద్దు చేయాలని, భూమిలేని దళితులకు మూడు ఎకరాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎక్కలదేవి ఐజయ్య, జేఏసి గౌరవ అధ్యక్షుడు చెరుకూరి శోకరత్నం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు డాక్టర్.రాజు, డా.చంద్రశేఖర్, శేషు, తమ్మడపల్లి యేసేపు, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆకలిని తీర్చడంలో సంతృప్తి కలుగుతుంది

–హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ



**వెల్దుర్తి, ఏప్రిల్6, ప్రభాతవార్త :** నిరుపేదల ఆకలిని తీర్చడంలో తమకు సంతృప్తి కలుగుతుందని ల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం. హరిసింహనాయుడు అన్నారు. తన తల్లితండ్రులు వి.యం.ఆంజనేయులు, కళావతమ్మలు స్వర్గస్తుల య్యారు. దీంతో హరిసింహనాయుడు వారి జ్ఞాపకార్థం సోదరులు వి.యం.గోపినాథ్‌నాయుడు, వి.యం.సురేష్‌నాయుడు, కుమారుడు దేవాతో కలిసి పట్టణంలోని పలుచోట్ల ఆదివారం సేవా కార్యక్రమాలు చేశారు. ముందుగా వారి తల్లితండ్రుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని నారాయణరెడ్డినగర్‌లో నివాసముంటున్న నిరుపేదలకు అన్నదానం చేసి వారి ఆకలిని తీర్చారు. పండుగ పూట కొత్త దుస్తులు వేసుకోలేని మహిళలను గుర్తుచేసుకొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గూడు లేక చెట్లకింద జీవనం చేస్తున్న నిరుపేద వృద్ధ మహిళ అంజనమ్మకు గుడిసె నిర్మాణానికై తమ వంతు కొంత నగదును ఆర్థికసహాయంగా అందించారు. బ్రహ్మగుండక్షేత్రం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి నిర్వాహకురాలైన మాదమ్మకు నగదుతో పాటు కొత్త దుస్తులు అందజేశారు. నోరులేని మూగజీవాలకు సైతం పండ్లు తినిపించారు. అదేవిధంగా పాతబస్టాండ్‌లో ఉన్న నిరుపేదలకు ఆహారపొట్లాలు అందజేశారు. శ్రీరామనవమి పండుగ పూట తమ ఆకలి తీర్చి కొత్తదుస్తులు ఇచ్చిన హరిసింహనాయుడు కుటుంబ సభ్యులందరు ఆయురారోగ్యాలతో కలకాలం సుఖసంతోషాలతో జీవనం సాగించాలని నిరుపేదలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహ నాయుడు, వాల్మీకి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గోపినాథ్‌నాయుడు, గాయకుడు వి.యం.సురేష్‌నాయుడు, దేవసింహ, ఆకాష్, అఖిల్, భరత్, సంతోష్, కపిల్, మహావీర్, ఈశ్వరయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ విజేతలు వీరే

**బేతంచెర్ల, ఏప్రిల్6, ప్రభాతవార్త:**

శ్రీరామ నవమి సందర్భంగా మండల పరిధిలోని హెచ్ కొట్టాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పెట్నికోట హంటర్స్ టీమ్ విజేతగా నిలిచింది. న్యాయనిర్ణేత శ్రీనివాసులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో హోరాహోరీగా కబడ్డీ పోటీలు జరిగాయి. ఇందులో పాల్గొన్న ప్రతి జట్టు విజయం కోసం పోరాడిన తీరు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. చివరకు పెట్నికోట హంటర్స్ టీమ్ మొదటి విజేతగా నిలిచి రూ.25వేలు, శకునాలకు చెందిన రెండు టీమ్‌లు రెండు, మూడు స్థానాల్లో నిలిచి వరుసగా రూ.20వేలు, రూ.15వేలు గెలుపొందాయి. నాలుగో స్థానంలో సాంబవరం టీమ్ నిలిచి రూ.10వేలు, ఐదవ స్థానంలో బేతంచెర్ల హెచ్‌ఎంటీ టీమ్ నిలిచి రూ.5వేలు గెలుపొందాయి. వీటికి గ్రామ పెద్దలు బహుమతులను అందజేయడం జరిగింది.

# గిరిజనులు భక్తిభావనను అలవర్చుకోవాలి

**కొత్తపల్లె, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** కొత్తపల్లి గిరిజనులు గత జీవితాన్ని మరిచిపోయి భక్తిభావనను అలవర్చుకోవాలని కర్నూలు జిల్లా రిటైర్డు జాయింట్ కలెక్టర్ రామస్వామి, రిటైర్డు జిల్లా టిబి నివారణాధికారి మోక్షేశ్వర్‌రుడులు అన్నారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సమరస్యత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భ్రమరాంబ గూడెంలోని రామాయలంలో గిరిజనులకు చీరెలను, టవల్స్ పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు గత జీవితాన్ని వదలి భక్తి భావనను పెంపొందించుకోవాలన్నారు. వారిలో భక్తి భావనను పెంపొందించేందుకు శ్రీశైలం, తిరుపతి దేవస్థానాలను సందర్శించే వెసలుబాటు కల్పిస్తామన్నారు. అదేవిధంగా గిరిజనులు చిన్నారులు విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులు చొరవచూపాలన్నారు. విద్యతోను అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డు తహశీల్దార్ రామకృష్ణ, టిబి సూపర్ వైజర్ మస్తానయ్య, రామాలయ కమిటీ అధ్యక్షుడు హనుమంతరెడ్డి, గిరిజనులు పాల్గొన్నారు.

# వెండి శఠారి బహూకరణ

- శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయానికి రూ.24 వేలు విలువ చేసే శఠారీ అందజేత

**గడివేముల, ఏప్రిల్06, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ సీతారాముల ఆలయానికి బండల దుకాణం యజమాని దేవమడ ఎల్లనాగన్న, భూలక్ష్మి దంపతులు వెండితో తయారు చేసిన శఠారిని బహూకరించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల వారి ఆలయంలో ఆదివారం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ పెద్దలు రాచమడుగు సతీష్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు కొండూరి ఆదినారాయణశర్మలకు శఠారీని దాతలు అందజేశారు. స్వామి అమ్మవార్ల ఆలయానికి రూ.24 వేలు విలువ చేసే వెండి శఠారీని బహూకరించిన దాత బండల దుకాణం యజమాని దేవమడ ఎల్లనాగన్న, భూలక్ష్మి దంపతులను ఆలయ పెద్ద రాచమడుగు సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా జెండా ఉత్సవం



**బనగానపల్లె, ఏప్రిల్6, ప్రభాతవార్త:** శ్రీరామనవమి సందర్భంగా అవుకు రహదారిలో ఉన్న స్థానిక ఎస్సార్బీసీ కాలనీ సమీపంలో జెండా ఉరుసు ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని షిరిడిలో జెండా ఉత్సవం అంగరంగ వైభవంగా జరుగుతున్నందున అందులో భాగంగా ఎస్సార్బీసీ సమీపంలోని సాయిబాబా మందిరంలో శ్రీరామ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జెండా ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ జెండా ఉరుసు ఉత్సవం కార్యక్రమం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమైన జెండా ఊరేగింపులో సభ్యులందరూ పాల్గొన్నారు. సభ్యులంత కలిసి సాయిబాబా చిత్రపటం, జెండాలతో ఊరేగింపుగా బయలుదేరి సాయిబాబా దేవాలయం ఆవరణంలో జెండా ఉరుసు ఉత్సవం, పల్లకి సేవ, హారతి కార్యక్రమం జరిపారు. అనంతరం భక్తులకు అల్పాహారం వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువలా శ్రీసీతారాములవారి కళ్యాణం

**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** పట్టణంలోని క్రాంతి నగర్‌లో ఉన్న శ్రీరాములవారి ఆలయంలో శ్రీసీతారాముల వారి కళ్యాణం అత్యంత రమణీయంగా కన్నులపండుగగా జరిఇగిఇంది. ఆదివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని అమ్మవారిని వేరుగా వేరుగా భాజభజంత్రీలతో సాంప్రదాయంగా భక్తజనుల మధ్య ఊరేగింపు అత్యంత అలంకరణతో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపైకి చేరుకున్నారు. నిర్ణయించిన ముహూర్తానికి వేద పండితుల మంత్రోచ్ఛరణలతో సాంప్రదాయబద్ధంగా అశేష భక్తజనుల కనురాల చూస్తుండగా శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఐ.వెంకటేశ్వరరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయలు ప్రతాపరెడ్డి, మౌళీశ్వర్‌రెడ్డి, విజయకుమార్, స్వప్న, వెంకటేశ్వరమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భార్గవ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

- వేడుకలకు ముఖ్యఅతితిగా పాల్గొన్న ఎంఈఓ రాజేంద్రప్రసాద్
- చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యం ; ఎంఈఓ



**ఆదోనిటౌన్, ఏప్రిల్06, ప్రభాతవార్త;** ఎస్‌కేడీ కాలనీలో ఉన్న భార్గవ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం పాఠశాల కరస్పాండెంట్ పావనికుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదోని ఎంఈఓ-1 జి.రాజేంద్రప్రసాద్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, చదువును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. పాఠశలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమరావతిలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- బీజేపీతోనే దేశం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోంది
- వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ



**ఆదోనిటౌన్, ఏప్రిల్06, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతినగర్‌లో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదోని మున్సిపాలిటీ సౌత్ జోన్ అధ్యక్షులు మహబూబ్‌బాషా, బీజేపీ సీనియర్ నాయకులు న్యాయవాది లోకేష్‌కుమార్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా అమరావతినగర్ కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం మొదటిసారి జరిగిందన్నారు. ఇందులో పెద్ద ఎత్తున అమరావతినగర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు తాము కూడా పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ పార్టీ గ్రామస్థాయిలో బలోపేతం అవుతుందన్నారు. స్వచ్ఛ పాలనకు కేరాఫ్ బీజేపీ ప్రభుత్వం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ జిల్లా నాయకులు మలేకర్ శ్రీనివాస్, సౌత్ జోన్ ప్రధాన కార్యదర్శి పగడాల కిరణ్, 18వ వార్డు కౌన్సిలర్ చిన్న, సౌత్ జోన్ బీజేపీ మహిళా అధ్యక్షురాలు రాణెమ్మ, ఉపాధ్యక్షులు పూల రఘు, కార్యదర్శి అల్లా బకాష్, రఘు, నబీరసూల్, నకుల రాజు, చిరంజీవి, పరశురాం, మేస్త్రీ ఈరన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాల గ్రామాన్ని సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

సోమేశ్వర్ కుటుంబం అస్వస్థతకు గురయిందని తెలియడంతో నంద్యాల డిఎం అండ్ హెచ్ఓ వెంకటరమణ, మండల వైద్యాధికారి నాగలక్ష్మిదేవితో కలిసి ఇస్కాలగ్రామాన్ని సందర్శించారు. సోమేశ్వరుని అస్వస్థతపై గ్రామంలోని ప్రజలను చుట్టుపక్కల గ్రామాల వారిని అడిగి తెలుసుకున్నారు. సోమేశ్వరుని కుటుంబం ఎలాంటి కలుషీమైన ఆహారం, కలుషితమైన నీరు తాగలేదని వేరే ఇతర వ్యక్తిగత కారణాల వల్ల అలా జరిగి ఉండవచ్చని తెలిపారు. అనంతరం గ్రామంలో శానిటేషన్‌పై అరాతీసి త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరచాలని పంచాయితీ కార్యదర్శి, హెల్త్ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలు తాగునీటిని వేడి చేసుకోని తాగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

# సీతారాముల కళ్యాణం చుతాంరారండి

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మండలపరిధిలో ఉన్నటువంటి అన్నిగ్రామాల్లో సీతారాముల కళ్యాణం కనువిందుగా జరిగిందని పురోహితులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని జన్మదినమైన క్షేత్రశుద్ధ నవమి నాడు శ్రీరామనవమిగా పూజలు జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా శ్రీరామునికి పూజలు జరుగుతాయి. శ్రీరామనవమి రోజున శ్రీరామున్ని వీధుల గుండా భాజభజంత్రీల మధ్య మేళతాళాలతో ఊరేగింపు చేయడం జరిగింది. మహిళలు ఉదయం నుండే భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి కాయకర్పూరం తీసుకువచ్చి పూజలు జరిపించారు. సీతారాముల కళ్యాణం చూసిన వారికి ఎంతో అదృష్టం కలుగుతుందని మహిళల నమ్మకం కోరిన కోర్కెలు తీరుతాయని మహిళలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్దూరు రామకృష్ణారెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి, కళ్లె మహేశ్వర్‌రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతరంగంలో ప్రయాణం చాలా కష్టం...

- ప్రతిఒక్కరూ హృదయ పరివర్తన కలిగి జీవించాలి
- రెవరెండ్ ఫాదర్ యువరాజ్ ఆంతోని

**ఆదోనిలీగల్, ఏప్రిల్06, ప్రభాతవార్త:** జీవితంలో మానవులు కార్లు, రైళ్లు, విమానాల్లో ప్రయాణం చేయవచ్చు, కానీ జీవితంలో అంతరంగంలో ప్రయాణం చేయడం చాలా కష్టమని హిందూపురం వివారణ గురువులు రెవరెండ్ (ఎస్.జె.సభ) ఫాదర్ యువరాజ్ ఆంతోని అన్నారు. ఆర్‌సీఎం చర్చి మందిరంలో రెవరెండ్ ఫాదర్ వివారణ గురువు డీన్ ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో తపస్సుకాల సన్నిథ, ఆధ్యాత్మిక కూటములు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ 46 దినములు ప్రతిఒక్కరూ పశ్చాత్తాప హృదయంతో దేవునికి దగ్గరవ్వాలన్నారు. ప్రతి ఇంట్లో శాంతి, సమాధానం, చాలా అవసరమన్నారు. ఆధ్యాత్మిక శక్తితో సర్వం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది క్రైస్తవులు, కన్యస్త్రీలు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టకు ముస్తాబైన ఆలయం

**రుద్రవరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలోని పడమటివీధిలో వెలసిన ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టను కమిటీసభ్యులు మంగళవారం నిర్వహించనున్నారు. ఇందుకోసం ముందస్తుగా ఆలయం ముస్తాబైంది. ఆలయప్రాంగణంలోని వీధులు విద్యుత్ కాంతులతో విరాజిల్లుతూ భక్తులను కనువిందు చేస్తున్నాయి. ఈప్రతిష్టకు మండలపరిధిలోని భక్తులు హాజరై విజయవంతం చేయాలని ఆలయకమిటీ సభ్యులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ప్రతాపరుద్ర శివాలయం, ఆంజనేయస్వామి వారి గుడిగోపుర కలశప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వానపత్రికను శనివారం దేవాలయ అర్చకులు వారణాశిగోపీకృష్ణ ఆవిష్కరించారు. ఈనెల 7న సోమవారం నుంచి ఏప్రిల్ 9 బుధవారం వరకు జరుగనున్న ఆంజనేయస్వామి వారి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ పత్రికను ఆవిష్కరించి అందరికీ అందజేస్తున్నట్లు వారణాశిగోపీకృష్ణ తెలియజేశారు.

# సుండిపెంటలో ఐక్యక్రైస్తవ సంఘాల శాంతి ర్యాలి

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్06, ప్రభాతవార్త**

రాజమండ్రి సమీపంలో జరిగిన పాస్టర్ ప్రవిణ్ పగడాల అనుమానపు హత్యకు నిరసనగా ఆదివారంనాడు అన్ని చర్చిల సంఘకాపరులు, సంఘల పెద్దలు వయసస్తులు, విశ్వాసులు, సహోదరి, సహోదరులు ఐక్యంగా శ్రీశైలంప్రాజెక్టు కాలని సుండిపెంటలో ఐక్యక్రైస్తవ సంఘాల సమైక్య వారి ఆద్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండు వరకు ప్లకార్డులను చేతబూని శాంతి ర్యాలిని నిర్వహించారు. క్రైస్తువులకు రక్షణ కల్పించాలని, ప్రవిణ్ పగడాల కేసు విషయంలో వారి కుటుంబాని న్యాయం చేయాలని, మృతిగల కారణాలను ప్రభుత్వం పారధర్శకంగా వ్యవహరించాలని, గోప్ప క్రైస్తవ పరిచర్య చేసే ప్రవీణ్ పగడాలను క్రైస్తవ సమాజం పోగోట్టుకోవడం తీరని లోటుఅని వారు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రాజు, బెంజమేన్, దానియేలు, తిమోతి, మార్కు, జోసఫ్, చిన్న యెహాన్, బాలరాజు, ప్రభుకిషోర్, సిలువరాజ్, మరియు సంఘ పెద్దలు శ్యాంబాబు, చిట్టిబాబు, ప్రభుదాస్, ఇమాన్యుయేలు, తదితరులు పాల్గోన్నారు.

# సాయిబాబాకు ప్రత్యేక పూజలు

**ఆదోనిలీగల్, ఏప్రిల్06, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం వైఎంకె నగర్‌లోని సాయిబబా మందిరంలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం నారాయణసేవ అన్నదాన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారాములకు కళ్యాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, డివివి ప్రసాద్, టీజీ రాంప్రసాద్, షిరిడీ సాయిసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం

**తుగ్గలి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తుగ్గలి, కడమకుంట్ల, చెన్నంపల్లి, పెండేకల్లు, ఆర్.ఎస్.రాతన, కొత్తూరు తదితర గ్రామాలె సీతారామస్వాముల కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన తుగ్గలిలో సీతారాములకు రిటైర్డ్ విఆర్‌వో దామోదర్‌రెడ్డి కుమారులు రంగారెడ్డి, చిన్నారెడ్డి, ఇంటి నుండి కలశం తీసుకువచ్చి స్వాముల వారికి సమర్పించి మొదటి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీటిసి వరలక్ష్మి దంపతులు సీతారాములకు కళ్యాణక్షత్సవం నిర్వహించారు.

# రౌడీషీటర్లకు సీఐ వెంకటేశ్వరరావు వార్నింగ్



**బేతంచెర్ల, ఏప్రిల్6, ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న, జరిగే ఎలాంటి అసాంఘిక కార్యక్రమాల్లోనైనా మీ ప్రమేయం ఉందని తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని రౌడీషీటర్లకు సీఐ వెంకటేశ్వరరావు వార్నింగ్ ఇచ్చారు. పట్టణంతోపాటు మండలంలోని రౌడీషీటర్లకు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ నందు సీఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే ఉత్సవాల్లోగాని, ఇతర కార్యక్రమాల్లోగాని మీ ప్రమేయం ఉందని తెలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటి నుండైనా సత్ప్రవర్తనతో మెలిగి కుటుంబ సభ్యుల మధ్య ఆనంద జీవితాన్ని గడపాలని హితవు పలికారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

–వైభవంగా సీతారాముల కళ్యాణమహోత్సవం

**కొత్తపల్లె, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఆదివారం జరుపుకున్నారు. మండలంలోని ఎర్రమఠం, ముసలిమడుగు, శివపురం, కొక్కెరంచ, దుద్యాల, గువ్వలకుంట్ల, వీరాపురం గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు భక్తితో శ్రీరామనవమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎదురుపాడు రామాలయంలో పురోహితులు హరికృష్ణ రాములు అధ్వర్యంలో కొత్తపల్లెలో ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీసీతారామ లక్ష్మన్న ఆలయంలో పురోహితులు లక్ష్మినరసయ్యశర్మ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అలరించాయి. ఉత్సవ మూర్తులకు గణపతిపూజ, అభిషేకాలు, కుంకుమార్చన, జీలకర బెల్లం, మాంగళ్యధారణ కార్యక్రమంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవాలు భక్తుల సమక్షంలో కన్నులపండుగగా జరిగింది.

# చిమ్మచీకటిలో తహశీల్దారు కార్యాలయ ప్రాంగణం

**నంద్యాల టెక్కె, 06 ఏప్రిల్, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రంలోని పట్టణ నడిబొడ్డున ఉన్న తహశీల్దారు కార్యాలయ ప్రాంగణంలో రాత్రి సమయంలో దీపాలు వేయకపోవడంతో చీమ్మచీకటి నెలకొంది. అర్బన్, రూరల్ తహశీల్దారు కార్యాలయాలతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఖైదీలను ఉంచే కేంద్ర కారాగారం, ట్రెజరీ కార్యాలయం వంటి ముఖ్యమైన కార్యాలయాలు ఉండే ప్రాంగణంలోనే దీపాలు వేసే సిబ్బందే లేరంటే నిర్లక్ష్యం ఏమేర ఉందో అర్థమవుతుంది. ఆదివారం కావడంతో రాత్రి వేళ విధులు నిర్వహించే సిబ్బంది లేకపోవడమో మరే ఇతర కారణమో గాని రాత్రి 7గంటలు దాటినా కార్యాలయ ప్రాంగణంలో దీపాలు వేసే వారు లేకపోవడంతో చిమ్మచీకటిలో ప్రాంగణం ఉండడం విశేషం. ఈ ప్రభుత్వ కార్యాలయాల్లో పాత కొత్త రికార్డులతోపాటు విలువైన సామాగ్రి ఉంటుంది. ప్రాంగణంలో చిమ్మచీకటిలో ఉండడంతో ఏదైనా జరగరాని సంఘటన జరిగితే అందుకు ఎవరిని బాధ్యులు చేస్తారని... ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# శ్రీ చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి రూ.50వేలు విరాళం

**బనగానపల్లె, ఏప్రిల్6, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి ప్యాపిలి వాస్తవ్యులు తమ్మినేని రాజశేఖర్ నాయుడు, ధర్మపత్ని సుగుణవారి కుటుంబ సభ్యులు ఆదివారం రూ.50వేలు విరాళంగా అందజేశారు. కార్యనిర్వహణాధికారిణి మరియు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్, ఆలయ అర్చక, వేదపండితుల సమక్షంలో అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేశారు. ఈ మేరకు దాతలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తగు రీతిలో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# గ్రామీణ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలి

**బనగానపల్లె, ఏప్రిల్6, ప్రభాతవార్త:** మండలంలోని పలుకూరు గ్రామంలో స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం నందు జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె.ఎస్.ఎస్.బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో భక్తిభావన పై సదస్సు మరియు ఆంజనేయస్వామి దేవాలయానికి రూ.25వేలు విలువైన ఇన్వర్టర్ ఇచ్చిన జె.వి.రామసుబ్బయ్యకు సన్మాన కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మానందాచారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేయాలని మీరు కాసీలో, తిరుపతిలో దానం చేస్తే ఎటువంటి పుణ్యం వస్తుందో గ్రామీణ ప్రాంత దేవాలయాల్లో కూడా దానం చేస్తే అటువంటి పుణ్యం వస్తుందనాన్నరు. ప్రతిఒక్కరు తమ విలువైన సమయంలో ఒక గంట అయిన భగవంతుడి కోసం కేటాయించాలన్నారు. అనంతరం దాత జె.వి.రామసుబ్బయ్యను శరబ్ చంద్రశేఖర్ ఆచారి, బ్రహ్మానందాచారి, పూజారి శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య గౌడ్ భక్తబృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత జె.వి.రామసుబ్బయ్య, చంద్రశేఖర్ ఆచారి, పూజారి శ్రీనివాసులు, కె.వి.వెంకటసుబ్బయ్య గౌడ్, రామాంజనేయులు, అంజి, రాంమోహన్, ఆంజనేయస్వామి భక్తబృందం పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతాపార్టీ జెండా అవిష్కరణ

**వెలుగోడు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** వెలుగోడు మండలం గుంతకందాల గ్రామంలో భారతీయ జనతాపార్టీ 45వ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు పోతుల రాజశేఖర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మినా రాయణ లాయర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న బిజెపి అవిర్భవించి నేటికి 45 ఏళ్లు అవుతుందని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతాపార్టీ అని 13 కోట్ల కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీ భారత ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని వాటిలో చేతి వృత్తుల వారికి ప్రధాన మంత్రి విశ్వకర్మయోజన, ఇల్లులేని వారికి ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం, రైతులకు సంవత్సరానికి రూ. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, కార్మికులకు ప్రధానమంత్రి శ్రమ యోగి మందన్ యోజన పథకం, ప్రధాన మంత్రి గిరబ్ కళ్యాణ్ యోజన కింద పేదలకు ఉచితంగా బియ్యం అందజేయడం జరిగిందన్నారు. బిజెపి జిల్లా కార్యదర్శి ప్రతాప్ ఆచారి, లాలం సుధాకర్, మేలు శ్రీనివాసులు, సుబ్బయ్య, మహేష్, రాజశేఖర్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నూలు నాగేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

# పగిడ్యాలలో పిచ్చికుక్క స్వైరవిహారం

: కుక్కకాటుకు గురైన తండ్రి కొడుకులు
: భయం గుప్పిట్లో ప్రజాసమూహం
: పిచ్చికుక్కను తుదముట్టించిన జనం







**పగిడ్యాల, ఏప్రిల్ 6,ప్రభాతవార్త**
శ్రీరామనవమి పండుగ కార్యక్రమాలలో ఆదివారం అందరు నిమగ్నమయ్యారు. కుటుంబసభ్యులతో సంతోషంగా ఉన్న నేపథ్యంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేసింది. అంతటితో ఆగక తండ్రి కొడుకులతో పాటు మరోక యువకుడిని గాయపరిచిన సంఘటన పలువురిని కలిచివేసింది. సంఘనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పగిడ్యాల మండల కేంద్రంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తుండగా పలువురు గమనించి తరిమివేదయంతో మండలంలోని లక్ష్మాపురం అంచవద్ద ఉన్న మామిడి తోటవద్ద రోడ్డుపై లక్ష్మాపురం గ్రామానికి చెందిన సీమపండ్లు అమ్ముతున్న జంగాల ఈశ్వర్ అనే యువకుడిని గాయపరిచింది. ఈ నేపథ్యంలో ఎల్లమ్మ ఆలయం పూజారి కుమ్మరి వెంకటరమణ కుమారుడు కుమ్మరి శ్రీనివాసులు బహిర్భూమికి వెళ్లివస్తుండగా పిచ్చికుక్క ఆయనను గాయపరడంతో ఆందోళనచెందారు. పిచ్చికుక్కను చూసి భయంతో దూరం నుండి కుక్కలు మొరుగుతుండగా గమనించిన కుమ్మరి శ్రీనివాసులు హుటాహుటీన ఇంటికి వచ్చేలోపు ఇంటిముందు అరుగుపై పండుకున్న కుమ్మరి వెంకటరమణ ఎదను గాయపరిచింది. భయందోళన గురైన కుటుంబసభ్యులు పిచ్చికుక్క గాయపరించంది పగిడ్యాల ప్రాథమిక ఆసుపత్రిలో సూదులు ఉన్నాయాలేదా అనీ అడుగగా పిచ్చికుక్కకాటుకు గురైనవారికి సూదుమందులు లేవనీ నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లమని చెప్పడతో హుటాహుటీన నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలివెళ్లారు. అందుబాటులోఉన్న వైద్యులు నిశితంగా పరిశీలించి వారికి చికిత్స చేయించి పంపారు. 9వతేదీ రమ్మని చెప్పారనీ పిచ్చికుక్కకాటుకు గురైన బాధితులు తెలిపారు. సమీపంలో పొలంలో ఉన్న రైతులు చుట్టుముట్టి పిచ్చికుక్కను తుదముట్టించినట్లు స్థానికులు చెప్పారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా అందరం సంతోషంగా ఉన్న నేపథ్యంలో పిచ్చికుక్కకాటుకు గురికావడం విచారకరమనీ బాదితులు వాపోయారు. పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాలలో కుక్కల స్వైరవిహారం చేస్తూ గాయపరుస్తున్నాయనీ, మండల కేంద్రమైన పగిడ్యాలలో విశ్రాంత కండెక్టరు అలెగ్జర్ కుక్కకాటుకు గురైమృతి చెందారనీ స్థానికులు తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలనీ ప్రజలు కోరుతున్నారు.

# అగ్నిబాదితులకు సహాయం

**నంద్యాల, ఏప్రిల్ 6,ప్రభతవార్తప్రతినిధి :** మహానంది మండలంలోని గాజులపల్లి గ్రామ పరదిలోని అంజనేయపురంలో గత నాలుగు రోజుల క్రితము విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదములో సరవ ం కోల్పోయిన నిరాశ్రయులకు తెలుగు దేశం నాయకులు శశికళకొండారెడ్డి అదివారము సహాయం అందించారు. అగ్ని బాదితుడి మౌళాలి కుటుంబానికి తన వంతుగా సహాయంగా నిత్యవసర సరుకులు రూ 3000 నగదును బాదితుని అందించారు. బాదితుని ఏ కష్టము వచ్చిన తాము అండగా ఉంటామని చెప్పారు.

# పులికనుమలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**పెద్దకడుబూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**



మండల పరిధిలో పులికనుమ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం గ్రామస్తులు వైభవంగా జరుపుకున్నారు. సాయంత్రం సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ శివారులో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుండి సీతారాముల రథోత్సవాన్ని వేలాదిమంది భక్తుల మద్య రథోత్సవాన్ని లాగారు. సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ, టిడిపి నాయకులు సత్య, వైసిపి నాయకులు బాపులదొడ్డి మహదేవప్ప, నల్లారెడ్డి, తిమ్మప్ప, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రమైన పెద్దకడుబూరులో రామాలయం నందు సీతారాముల కళ్యాణ మహోత్సవం గ్రామపెద్దల సమక్షంలో వైభవంగా జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా మండలంలో ఆయా గ్రామాల్లోని రామాలయాల నందు భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా శ్రీరామ నవమి వేడుకలు



**హోళగుంద ఏప్రిల్ 6,ప్రభాతవార్త** మండల కేంద్రమైన హోళగుంద లోని ఆదివారం స్థానిక శ్రీరామ్ నగర్ క్యాంపు నందు శ్రీ రామ దేవాలయంలో శ్రీ రామ నవమి వేడుకలను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామివారి సన్నిధిని పచ్చని పందిరి వేసి, విద్యుత్ దీపాలతో విశేషంగా శోభాయమానంగా అలంకరించారు. అనంతరం శ్రీ సీతారాముల కల్యాణాన్ని మేళతాలతో, డప్పు వాయిద్యల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎన్నో రకాల బంధాలు కలిగి ఉంటారు. తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు, భార్య అనే రకరకాల బంధాలతో తాను ఆచరించాల్సిన నియమ నిబంధనలతో ఎలా జీవించాలనే మార్గాన్ని చూపి లోకానికి ఆదర్శప్రాయులు అయ్యారు శ్రీ సీతారాముల అన్ని రామాయణం మనకు తెలియజేస్తుందన్నారు. అట్టి శ్రీ సీతా రాముల కళ్యాణాన్ని ప్రతి ఒక్కరూ కన్నుల పండుగగా జరుపుకుంటూ వారిని ఆరాధించడం జరుగుతుందన్నారు. అలాగే శ్రీరామ నవమి వేడుకలు చుట్టూ పక్క గ్రామాలైన మర్లమాడికి, హోన్నూరు క్యాంప్, గెజ్జెహళ్లి, హెబ్బటం, వందవాగలి, లింగంపల్లి తదితర గ్రామాల్లో కూడా శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీ రామ్ నగర్ క్యాంపు శ్రీ రాముని భక్తుల ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం



**ప్యాపిలి ఏప్రిల్ 6ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కలచట్ల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాము లకళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాము లకళ్యాణంను తిలకించడానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాదు, బాల అంజి, నరసయ్య, భీమన్న, నాగరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# అంగరంగ వైభవంగా రథోత్సవం



**హోళగుంద ఏప్రిల్ 6,ప్రభాతవార్త** మండల పరిధిలోని సులువాయి గ్రామంలోని శ్రీరామనవమి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి మహా రథోత్సవం ఆదివారం సాయంత్రం 6,30 నిమిషాలకు విశేష భక్తుల మధ్య కనుల పండుగవుగ సాగింది శ్రీ ఆంజనేయ స్వామి పూజలు అభిషేకలు ఆకు పూజ ప్రత్యేక పూజలు చేసే అలంకరించారు ఆలయ అర్చకులు వైష్ణవ రంగస్వామి పూజలు చేశారు సాయంత్రం సేవా అనంతరం స్వామివారిని రతంలో ప్రతిష్టించి హనుమాన్ సర్కిల్ శ్రీ ఆంజనేయ స్వామి మహా రథోత్సవం స్వామి నిర్వహించారు వేలాది మందిని భక్తులు తరలివచ్చి మొక్కలు చెల్లించుకున్నారు అవంతినీయాలు సంఘటనలు జరగకుండా హుళగుంద పోలీసులు బందోబస్తు ను ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ భక్తులు పాల్గొన్నారు

# జనసేన ఆధ్వర్యంలో నీటి సరఫరా



**ఆస్పరి, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని దొడగొండ గ్రామంలో శ్రీరామనవమి పురస్కారించుకొని తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. ఆదివారం జనసేన పార్టీ నాయకులు అరవింద్ మాట్లాడుతు గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని పండుగ పర్వదినాన ప్రజలు ఇబ్బందులు పడకుండా తమ వంతు సహాయంగా ట్రాక్టర్ల ద్వారా నీటిని గ్రామానికి ఉచితంగా పంపినట్లు ఆయన తెలిపారు. ప్రజల అవసరాలు తీర్చడంలో జనసేన సైనికులు ముందుటారన్నారు.

# అశేష భక్తజనుల మధ్య రాములోరి కళ్యాణ వైభవం

**నందికొట్కూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీరాముల వారి దేవాలయంలో మరియు సాయిబాబపేటలో శ్రీసాయి ఆలయంలో అశేష భక్తజనుల మధ్య శ్రీరాములోరి కళ్యాయణం అత్యంత వైభవంగా జరిగింది. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సర చైత్రమాస శుక్లనవమీలు ఆదివారం ఉదయం 11.45 గంటలకు అభిజిత్ లగ్నన శుభపుష్కరాంశం నందు స్వామివారు ఒక ఇంటినుండి అమ్మవారు ఒక ఇంటి నుండి భక్తులు, ముత్తైదువులతో భాజభజంత్రీలతో ఆలయ ప్రదక్షణ అనంతరం ప్రత్యేక అలంకరణతో చేసిన కళ్యాణ మండపం చేరుకున్నారు. అనంతరం వేద పండితులు మంత్రోచ్చరణలు భాజభజంతీల్ర మధ్య సాంప్రదాయ పద్దతిలో ఆలయ అర్చకులు నరసింహ్మాస్వామి, శేషయ్య శ్రీసీతారాముల కళ్యాణం కన్నులపండుగలా నిర్వహించారు. తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహాకులు భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**ఆస్పరి, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన, ఆస్పరి, హాలిగేరి, శంకరబండ, యాటకల్లు, జోహారాపురం, చిన్నహోతూరు గ్రామాలలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆయా గ్రామాలలో ఆంజనేయస్వామి, దేవాలయాలలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగ నిర్వహించారు. ముందుగా ఆలయాలలో శ్రీరామ నవమి సంధర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, హోమం, మహామంగళహారతి, తదితర పూజలు చేశారు. బినిగేరి గ్రామంలో ఆలయ ధర్మకర్త సేతు వాహన్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణం జరిపారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఆశీనినులై భక్తులకు దర్శనమిచ్చారు. హాలిగేరిలో సోమవారం శ్రీరామ నవమి పండుగ సంధర్భంగా శ్రీఆంజనేయస్వామి రథోత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సి.లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తలకు సభ్యత్వం కార్డు భరోసా



**తుగ్గలి, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** తెలుగుదేశం కార్యకర్తలకు పార్టీ సభ్యత్వం కార్డు ఓ భరోసా అని టిడిపి సీనియర్ నాయకులు రాంపురం కురువ మల్లయ్య, భీమలింగప్ప, మచ్చ మద్దిలేటి చౌదరి తెలిపారు. ఆదివారం గ్రామంలో టిడిపి సభ్యత్వం కార్డులను కార్యయకర్తలకు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు దేశంలో ఏ పార్టీకి లేనంతగా టిడిపి రాష్ట్రంలో సభ్యత్వం ఉందని, కార్యకర్త కటుంబంలో అనుకోకుండా ఏదైన జరిగితే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు భీమా సౌకర్యం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ లకు దక్కుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశల వారిగా సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టి.రామాంజనేయులు, రఫీ, శ్రీనువాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల రామాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**ఆత్మకూరు ఏప్రిల్6 ప్రభాతవార్త** శ్రీరామనవమి పండగ సందర్భంగా ఆత్మకూరు మండల పరిధిలోని వడ్ల రామాపురం గ్రామంలో ఆదివారం టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి దంపతులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రామాలయం దేవాలయంలో శ్రీరాముడి... సేవలో.. శివ ప్రసాద్ రెడ్డి దంపతులు అంటూ భక్తాదులు పెద్ద ఎత్తున తరలివచ్చారు ముందుగా సీతారాముల వారికి సాంప్రదాయంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించి భాజ భజంత్రీల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు వేద పండితులు ఆధ్వర్యంలో సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని నిర్వహించారు శ్రీరామనవమి పండుగను పురస్కరించుకునేందుకు గ్రామ ప్రజలు భక్తాదులు మహోత్సవ వేడుకలకు భారీగా తరలివచ్చారు ఆలయ పరిసరాలలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు ఎన్నో సంవత్సరాల నుంచి రామనవమి వేడుకలను పిసికట్టుగా చేసుకోవడం ఇదే మొదటిసారి అని భక్తులు తెలియజేశారు ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ గ్రామ ప్రజల కోసం శ్రీరామనవమి పండగ వేడుకలను ఎంతో గొప్పగా జరుపుకోవడం శుభ పరిణామం అని సీతారాముల వారి ఆశీర్వాదంతో గ్రామ రైతులకు పాడిపంటలు పండి ప్రతి కుటుంబం పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండి సీతమ్మ శ్రీరాముడు ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు ఈ వేడుకల్లో పాల్గొన్నందుకు గ్రామ పెద్దలకు ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# విజేతలకు బహుమతులు ప్రదానం

**చాగలమర్రి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

మండలంలోని పెద్దవంగలి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒంగోలు జాతి న్యాకేటగిరి బండలాగుడు పోటీలను చాగలమర్రి ఎస్ఐ సురేష్‌నాయుడు ప్రారంభించగా నిర్వాహకులు ఆదివారం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీల్లో 9జతల వృషభరాజములు పాల్గొన్నాయన్నారు. విజేతలకు మొదటిబహుమతి రూ. 80వేలు, రెండవబహుమతి రూ. 60వేలు, మూడవబహుమతి రూ. 40వేలు, నాలుగవ బహుమతి రూ.30వేలు, ఐదవబహుమతి రూ. 20వేలు, ఆరవబహుమతి రూ.10వేలు అందజేశామన్నారు. పోటీలను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పోలీసుబందోబస్తు ఏర్పాటుచేసిన చాగలమర్రి ఎ స్ఐ సురేష్‌నాయుడు, సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**కర్నూలు విద్య, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) కర్నూలు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్ధన్‌లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ శామ్యూల్ పాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2002 సెప్టెంబర్ నెల 6, 7 తేదిల్లో ఎస్ఏ మరియు పిఎస్‌హెచ్ఎం పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. కానీ అనివార్యకారణాల వల్ల ఆ పదోన్నతుల షెడ్యూలు మార్పుచేయబడింది. తదుపరి అదేసంవత్సరం సెప్టెంబర్ నెల 28వ తేది నుండి పదోన్నతుల షెడ్యూల్ అన్నిక్యాడర్‌ల వారికి విడుదల చేయడం జరిగింది. కానీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నుండి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మాత్రమే నిర్వహించి అక్టోబర్ 1 2002లోపు వారి యొక్క విధుల్లో చేరాల్సిందిగా అదేశించడం జరిగింది. ఈ ఉత్తర్వుల ప్రకారం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నుండి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది ఉపాధ్యాయులు విధుల్లో అక్టోబర్ 1వ తేదిన చేరడం జరిగింది. కానీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నుండి పాఠశాల సహాయకుల కేడర్‌కు కోర్టు ఉత్తర్వుల మేరకు పదోన్నతి కౌన్సిలింగ్ తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది. పదోన్నతులు షెడ్యూల్ ప్రకటించినప్పటికి సాంకేతిక సమస్యలచే జాయింగ్ తేదిలు వేర్వేరుగా ఉన్నందున తదుపరి గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు పదోన్నతులకు పియస్‌హెచ్ఎంలు మరియు అన్ని కేడర్ల స్కూల్ అసిస్టెంట్‌లకు 2002 అక్టోబర్ 1వ తేదిని పరిగణలోకి తీసుకొని కామన్‌గా సీనియారిటిని లెక్కించాలి. సమస్యల పరిష్కారానికి జిల్లా విద్యాశాఖాధికారి సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి సుంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు రామచంద్ర మరియు ఎస్టీయు నాయకులు భాస్కర్, విక్టర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అంరంగవైభవంగా సీతారాముల కళ్యాణం

**రుద్రవరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

మండలంలోని పలుగ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు మండలలోని పలుచోట్ల అంగరంగవైభవంగా నిర్వహించారు. మండలకే ంద్రమైన రుద్రవరంలోని అమ్మవారిశాల సమీపంలో శ్రీపట్టాభిసీతారాముల ఆలయంలో చోళవేటి వారి వంశీయుల ఆధ్వర్యంలో అర్చకులు శేషఫణి అత్యంత వైభవంగా కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అర్చకులు శ్రీరామనవమి విశిష్టతను తెలియజేసి తీర్థప్రసాదాలను అందించారు. తెలుగుపేటలో ఉన్న సీతారాముల వారి ఆలయంలో అర్చకులు వారణాసిగోపిశర్మ అంగరంగవైభవంగా కళ్యాణం నిర్వహించారు. మండలంలోని అప్పనపల్లె, పెద్దకంబలూరు, ఎర్రగుడిదిన్నెతో పాటు పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామాల్లోని ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సీతారాముల కళ్యాణాన్ని ప్రత్యక్షంగా తిలకించిన భక్తులు ఆనందపారవశ్యంలో మునిగిపోయారు.

# చలివేంద్రం ప్రారంభం

**చాగలమర్రి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** చాగలమర్రి పట్టణంలోని సంతమార్కెట్‌రోడ్‌లో ఉన్న మండలపరిషత్ ప్రాథమికపాఠశాల వద్ద తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా బిసి సెల్ స్పోక్‌పర్సన్ సల్లనాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో మైనార్టీనాయకులు కొలిమిహుసేన్‌వలి, టిఎన్‌టియుసి కార్యదర్శి గుత్తినరసింహులు, ఎండిబాష, బిసి సంఘం నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సల్లనాగరాజుయాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా బెల్లం పానకంతో ప్రారంభించామన్నారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు చలివేంద్రంలో మంచినీరు అందుబాటులో ఉంటుదన్నారు. ఎండలు అధికంగా ఉండటంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. బడిపిల్లలు, సంతకు వచ్చే వారు ఇబ్బందిపడకుండ ఉండేందుకే ఈ చలివేంద్రం ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, టైలర్‌బాష, పీరయ్య, రామతీర్థం, వీరంరెడ్డి, భాస్కర్‌రకెడ్డి, కామిశెట్టిమధు, కామిశెట్టిరమేష్, చోటు, బషీర్, గాంధీ, కసినేని ఓబులేసు, బారిక్, చామల్, తదితర నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

**నందికొట్కూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:**

పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కార్యదర్శి గూడూరు రవికుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ముందుగా పార్టీ జెండావిష్కరణ చేశారు. అనతరం కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గద్దాల శ్రీకాంత్‌రావు, మిడుతూరు మండల బిజెపినాయకులు నరసయ్య, చంద్రశేఖర్, జి,రమణ, రాజ్‌కుమార్, ఫారూక్‌బాషా, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాథస్వామికి పట్టువస్త్రాలు సమర్పణ



**తర్తూరు(జూపాడుబంగ్లా), ఏప్రిల్ 6, ప్రభాతవార్త**
రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ తర్తూరు రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆదివారం సాయంత్రం అంకురార్పణ జరిగింది. శ్రీ స్వామివారు అంగరంగవైభవంగా పెళ్లి కుమారుడై పల్లకిలో ఆశీనులై గ్రామపుర వీధుల గుండా ఊరేగించారు. పూలసపార ఉత్సవం రోజున భక్తులకు స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపు నుంచి శ్రీ రంగనాథ స్వామికి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ చంద్రశేఖరనాయక్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి మేళతాళాలతో ఊరివాకిలి మీదుగా ఆలయం వరకు చేరుకున్నారు. దేవాదాయశాఖ అధికారులు సంప్రదాయబద్దంగా తహశీల్దార్ దంపతులకు పట్టువస్త్రాలతో సన్మానించారు. అదే విధంగా ఆత్మకూరు తహశీల్దార్ రత్నరాధిక, కొత్తపల్లి తహశీల్థార్ ఉమారాణి, సీనియర్ అసిస్టెంట్ సరళలకు కూడా ఈఓ సాయికుమార్ యాదవ్ పట్టు వస్త్రాలు అందజేశారు. అదే విధంగా యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్‌ను ఈఓ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల ఆర్ఐ శ్రీరంగారెడ్డి, టిడిపి నాయకులు దొరబాబురెడ్డి, రమణారెడ్డి, హనుమంతరెడ్డి, విఆర్ఓలు మహేష్, చంద్రశేఖర నాయుడు, ప్రవీణ్, ఈశ్వరయ్య, సాయిబాబు, మౌలాబాష, సర్వేయర్ పెద్దబాబు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవ వేడుకలు



**కోడుమూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో వెలసిన శ్రీ సీతారాముల దేవాలయాలల్లో ఆదివారం కళ్యాణ ఉత్సవ కార్యక్రమాలు వైభవంగా సాగాయి. మండలంలోని అమగుంట్ల, లద్దగిరి, ప్యాలకుర్తి, పులకుర్తి, ముడుములగుర్తి, వెంకటగిరి గ్రామాలల్లో శ్రీ సీతారాములు కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అన్ని చోట్ల జరిగిన ఈ వేడుకలకు తరలొచ్చిన భక్త జనంగా ఆలయం ప్రాంగణంలో జై శ్రీరామ్ అనే నినాదాలలో మారు మ్రోగించారు. స్థానిక శ్రీసీతారాముల దేవాలయంలో ఎస్.ఎస్.కె సమాజ్ ఆధ్వర్యంలో స్వస్తీశ్రీ చాంద్రమానేన విశ్వవసునామ సంవత్సర చైత్ర శుద్ద నవమి రోజైన ఉదయం 11.59 గంటలకు అబిజిత్ లగ్న శుభ ముహుర్తాన కళ్యాణ ఉత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు పట్టణంలోని మహిళలు భారీగా తరలొచ్చారు. వేద మంత్రోత్సారణల మద్య శ్రీ సీతారాములు కళ్యాణ వేడుకలు రమణీయంగా కన్నుల పండువలా జరిగాయి. ప్రతి ఏటా ఇక్కడ జరిగే కళ్యాణ వేడుకలను ఈ ఏడాది కూడా ఎస్.ఎస్.కె సమాజ్ వారి ఆధ్యరంలో స్వామి కళ్యాణ వేడుకలు సర్వాంగ సుందరంగా వైభవంగా సాగాయి. కళ్యాణ ఉత్సవాల అనంతరం ఇక్కడకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలల్లో ఆలయ కమిటి నిర్వాహకులు జీతూరి రవి, ప్రసాద్, వీరన్న, శ్రీనివాసులు, రామక్రిష్ణ, కాటగారి గోపి, ప్రవీణ్ కుమార్, నాగరాజు, వెంకటేశ్వర్లు, వెంకటరత్న, పలుమామిరవి, దగుడు వెంకటేశ్వర్లు, సురేష్, అదే విధంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి దంపతుల ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ఇక్కడ జరిగిన శ్రీ సీతారాములు కళ్యాణ వేడుకలను తిలికించారు. ముడుములగుర్తిలో : మండలంలోని ముడుములగుర్తి గ్రామంలో కూడా శ్రీ సీతారాముల దేవాయలంలో శ్రీరామ నవిమి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో దివంగత ఎం.రాఘవరెడ్డి ధర్మపత్ని సహకారంతో వారి కుమారులు మురళీధరరెడ్డి, ఎం.విష్ణువర్ధన్‌రెడ్డిలు, సతీమణి ఊర్మిలమ్మలు వారి బంధుమిత్రులతో స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇక్కడకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

# వైభవంగా సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు

**క్రిష్ణగిరి, ఏప్రిల్6, ప్రభాతవార్త**



మండలంలోని అన్ని గ్రామాల్లో సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కంభాలపాడు గ్రామంలో జరిగిన రాముల వారి కల్యాణోత్సవ వేడుకల్లో మాజీ డిప్యూటి సి.యమ్ దంపతులు కె.యి క్రిష్ణమూర్తి, పద్మావతమ్మ వారు సీతా రాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవ వేడుకలను తిలకించారు. వేదపండితులు మంత్రోచ్ఛరణ నడుమ మంగళవాయి ద్యాలతో కల్యాణ వేడుకలు అత్యంతవైభవంగా జరిగాయి. ఈ వేడుకలను తిలకించడానికి చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు కల్యాణవేడుకలను తిలకించారు. మానవుల జీవన విధానం గురించి శ్రీరాముడు సర్వ మానవాళికి ఆదర్శంగా నిలిచారు. అందరు ఆయన బాటలో పయనించాలన్నారు. మండలంలోని టి.గోకులపాడు, తొగర్చెడు, ఎరుకలచెర్వు, పెనుమాడ, చుంచు ఎర్రగుడి, సంగాల తదితర గ్రామాల్లో కల్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

# శాంతిర్యాలీకి అనుమతి ఇవ్వండి..!

**- పోలీసులను కోరిన క్రైస్తవ సోదరులు**

**పెద్దకడుబూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త :** క్రైస్తవ మత బోధకుడు ప్రవీణ్ పగడాల మృతిపై విచారణను వేగవంతం చేసి దోషులకు శిక్ష విధించాలని కోరుతూ మండల కేంద్రమైన పెద్దకడుబూరులో సోమవారం శాంతిర్యాలీ నిర్వహిస్తున్నామని ఇందుకు పోలీసులు అనుమతిని ఇవ్వాలని సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ మనోహర్‌బాబు ఆద్వర్యంలో సంఘ పెద్దలు ఆదివారం ఎస్ఐ నిరంజన్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్‌పై దాడి చేసిన నింధితులను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శాంతియుతంగా చర్చి పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్దకడుబూరులో స్థానిక దొడ్డిమేకల సర్కిల్ నుండి బస్టాండ్ ఆవరణం వరకు ర్యాలీ చేపట్టడం జరుగుతుందని ఈ ర్యాలీలో వందలాది మంది క్రైస్తవ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో మత స్వేచ్చను అడ్డుకునే హక్కు ఏ ఒక్కరికి లేదని ఇతర మతాలను గౌరవిస్తూనే తమ మతం గురించి ప్రచారం చేసుకోవచ్చని భారత రాజ్యాంగం చెప్పిందని నేడు రాజ్యాంగానికి విరుద్దంగా క్రైస్తవ సోదరులపై దాడులు జరగడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజేపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 6,ప్రభాతవార్త**

పట్టణంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జిగాళ్ల లింగన్న సారథ్యములో బిజేపి అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బముగా పార్టి జేండాను నియోక వర్గం బాద్యుడు సుబ్బారెడ్డి అవిస్కరించారు. ఈసందర్బముగా లింగన్న మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు తలమానికముగా బారత దేశం అబివృద్దిచెందుతుందని అందుకు మన దేశ ప్రదాని నరేంద్ర మోడీ కృషి పలితమని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల కన్వినరు లోకేశ్వరరెడ్డి పార్టి అదికార ప్రతినిది అప్పపోగువెంకటసుబ్బయ్య, ఉపాద్యక్షులు సూరిగాల సుబ్బలక్ష్మమ్మ కలుగొట్ల భగీరథరెడ్డి మైనార్టి నాయకులు షేక్‌వలి మండల సీనియరు నాయకులు బన్నీయాదవ్ దస్తగిరి యంవిసుబ్బయ్య, బాలపద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు భరోసా టిడిపి సభ్యత్వం



**పత్తికొండ, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు భరోసా టిడిపి సభ్యత్వం అని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు ఇటీవలే టిడిపి సభ్యత్వం తీసుకున్న నాయకులకు, కార్యకర్తలకు సభ్యత్వ కార్డులను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు నలకదొడ్డి గ్రామంలో అత్యధికంగా 600పార్టీ సభ్యత్వ కార్డులను నమోదు చేయించడం జరిగిందని ఇది గ్రామానికి గర్వకారణమన్నారు. టిడిపి కార్యకర్తలకు సభ్యత్వం కార్డులే గుర్తింపు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘుశేఖర్, రాజశేఖర్, జనార్ధన్, కురాకుల రామలింగప్ప, రవిశేఖర్, హారిజన రామన్న, దేవేంద్ర, నరసప్ప, భరత్, శ్రీనువాసులు, అంజి, లాలప్ప, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**చాగలమర్రి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**



మండలంలోని వివిధ గ్రామాలతో పాటు చాగలమర్రి పట్టణంలో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాగలమర్రి, చిన్నవంగలి, పెద్దవంగలి, ముత్యాలపాడు, గొడిగనూరు, మల్లివేముల, మద్దూరు, బ్రాహ్మణపల్లె, మూడురాళ్లపల్లె, చింతలచెరువు, పెద్దబోధనం, చిన్నబోధనంతో పాటు పలు గ్రామాలో్ల సీతారాముల కళ్యాణాన్ని వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక మల్లెంవీధిలో మల్లెంమురళి కుటుంబాల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించి అందరికీ అనప్రసాద వితరణ గావించారు. ఈ కళ్యాణ వేడుకల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. ఈ కళ్యాణవేడుకలో్ల అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హజ్‌యాత్రికుల ఆధ్యాత్మిక ప్రయాణం సాఫల్యవంతం కావాలి

**– రాష్ట్ర మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్**

**నంద్యాల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త ప్రతినిధి**

హజ్‌యాత్రికుల ఆధ్యాత్మికప్రయాణం సాఫల్యవంతం కావాలని రాష్ట్రన్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖమంత్రి ఎన్‌ఎండి.ఫరూక్ ఆకాంక్షించారు. నంద్యాల పట్టణంలోని నేషనల్ పిజి కళాశాల నందు హజ్ సొసైటీ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించి హజ్ యాత్ర శిక్షణతరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ హజ్ శిక్షణాతరగతుల్లో నంద్యాల నుంచి ఎంపికైన హజ్ యాత్రికులకు హజ్ నియమావళి, ఆచరణలు, ప్రార్థనలు, ప్రయాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఇస్లామిక్ విద్యావేత్తల ద్వారా విశిష్టమైన



మార్గనిర్దేశనం ఇచ్చారు. హజ్‌సొసైటీ అధ్యక్షులు డా.ఇంతియాజ్ అహమ్మద్, అనేక ఇస్లామిక్ పండితులు, ముఫ్తీలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవం, విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్ మాట్లాడుతూ హజ్‌యాత్ర అనేది ప్రతి ముస్లింకి జీవితంలో ఒక పవిత్ర కల అన్నారు. అలాంటి యాత్రకు నంద్యాల నుంచి వెళ్లే యాత్రికులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి అంకితమై ఉందన్నారు. మజీద్ ఇమాంలు, మౌజాన్లలకు గౌరవవేతనం ఇవ్వడమే కాకుండ ముస్లిం యువత నైపుణ్యాభివృద్ధి శిక్షణ, సబ్సిడీ రుణాలు, విదేశీవిద్యపథకాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామ న్నారు. హజ్ యాత్రికులకు సబ్సిడీ అందిస్తున్నామ న్నారు. ముస్లిం సంక్షేమం, రక్షణ చంద్రన్న ప్రభుత్వానికి అత్యంత ప్రాధన్యతమైన అంశమన్నారు. అనంతరం హజ్, ఉమ్రాయాత్ర హ్యాండ్‌బుక్‌ను ఆవిష్కరించి యాత్రికులకు విలువైన మార్గదర్శకంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనిఇ పవిత్రయాత్రను జీవితంలో మరపురాని అనుభవంగా మార్చుకునేలా శిక్షణ తీసుకు న్నారని ఫరూక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లామిక్ పండితులు, ముఫ్తీలు, హజ్ సొసైటీ సభ్యులు, హజ్ యాత్రికులు, తదితరులు పాల్గొన్నారు.

# కమణీయం శ్రీ సీతారాముల కళ్యాణం

**– మంత్రాలయంలో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు**

**– అశేష భక్తులమధ్య సీతారాముల కళ్యాణం**

**మంత్రాలయం,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:**

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం కమణీయంగా జరిగింది.శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని వీరి కళ్యాణం నిర్వహించారు.పాతూరులో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు వేదపండితుల మంత్రోఛ్చారణల మధ్య ఈ వేడుకలను నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామికి ఉత్సవ మూర్తుల సీతారామ సహిత లక్ష్మణస్వామికి పాలు,పెరుగు,తేనె,కొబ్బరినీరు వంటి వివిధ పళ్ళరసాలు,ద్రవ్యాలతో విశేష పంచామృతాభిషేకం చేశారు.కర్పూర హారతులు ఇచ్చారు.అసూరి సునీల్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు.విశ్వక్‌సేనాపూజ, పుణ్యాహవచనం, గణపతి పూజ, కంకణధారణ, మాంగళ్యధారణ చేశారు.మంగళ వాయిద్యాలమధ్య సీతారాముల విగ్రహాలను గ్రామ పురవీధులగుండా ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమణయ్య,భీమాచార్యులు, మధుసుధనాచార్యులు, సూర్యపనారాయణాచార్యులు,సర్పంచ్ భీమయ్య టిడిపి నాయకులు వరదరాజులు,అశోక్‌రెడ్డి,గోల్డ్‌స్మిత్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## తూర్పప్రాతకోటకు చేరుకున్నహైకోర్టు న్యాయమూర్తి



**పగిడ్యాల, ఏప్రిల్ 6,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఎన్. హరినాథ్‌రెడ్డి శ్రీరామనవమి పండుగ సంరద్భంగా ఆయన స్వగ్రామమైన నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం తూర్ప ప్రాతకోటకు ఆదివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా హైకోర్డు న్యాయమూర్తి హరినాథ్‌రెడ్డికి పోలీసులు గౌరవవందనం చేశారు. అనంతరం నందికొట్కూరు రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం, ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి బొకేను అందజేశారు. హైకోర్టు న్యాయమూర్తి ఎన్.హరినాథ్‌రెడ్డి స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తిరికి హైదరాబాద్ వెళ్లిపోయారు.

## మాజీ కౌన్సిలర్ శివశంకర్‌యాదవ్‌ను పరామర్శించిన మంత్రి



**నంద్యాల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల మున్సిపాల్టీ పరిధిలోని నూనెపల్లెలో నివాసముంటున్న మాజీ కౌన్సిలర్ శివశంకర్‌యాదవ్‌ను రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదిరోజుల క్రితం స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదురుగా ప్రమాదవశాత్తూ క్రిందపడటంతో చేయి విరిగింది. విషయం తెలుసుకున్న ఫరూక్ ఇంటికి వెళ్లి శివశంకర్‌యాదవ్‌ను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చాబోలు ఇలియాస్, అస్మద్దీన్, బాల అకాడమిరవి, అజ్మీర్, గుద్దే టివెంకటేశ్వర్లు, జెపి.తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేరప్రవృత్తికి స్వస్తిపలకండి

**– రౌడీషీటర్లకు కౌన్సెలింగ్**



**నంద్యాల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త ప్రతినిధి**

రౌడీషీటర్లు నేరప్రవృత్తికి స్వస్తిపలకాలని రౌడీషీటర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. నంద్యాల జిల్లా ఎస్పి అదిరాజ్‌రాణాసింగ్ ఆదేశాలమేరకు జిల్లాలోనేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు ఆదివారం అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. మంచి ప్రవర్తనతో జీవించాలని, చెడువాటికి దూరంగా ఉండాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఎవరైన పోలీసువారి సూచనలను బేఖాతరు చేస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను అందజేసిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్6, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని గోవిందిన్నె గ్రామానికి గత నెల రోజుల క్రితం శ్రీ సీతారాముల, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను ఇప్పించాలని సదరు గ్రామ ప్రజలు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ ప్రజల కోరిక మేరకు బీసీ ఇందిరారెడ్డి స్పందించి తమ సొంత నిధులతో శ్రీ సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహాలను గ్రామ ప్రజలకు అందజేశారు. దీంతో గోవిందిన్నె గ్రామ ప్రజలు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, బీసీ ఇందిరారెడ్డికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# అంబరాన్ని అంటిన శ్రీరామనవమి వేడుకల సంబరాలు



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు సంబరాలు అంబరాన్ని అంటాయి. మండలంలోని మండ్లెం, భాస్కరాపురం, తాటిపాడు, పారుమంచాల, జూపాడుబంగ్లా, తంగడంచ,తూడిచెర్ల, చాబోలు తదితర గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో శ్రీసీతారాముల విగ్రహాలను కూర్చుండబెట్టి వేదమంత్రాల మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. స్వాముల వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు రాముల వారి దేవాలయాలకు వచ్చారు. స్వామివార్ల తలంబ్రాల అనంతరం భక్తులు తమకు తోచిన విధంగా కానుకలు సమర్పించారు. కళ్యాణం అనంతరం భక్తులకు పానుక పందేరాలను చేశారు. సాయంత్రం తంగడంచ, 80.బన్నూరు, పారుమంచాల, తూడిచెర్ల గ్రామాల్లో స్వాములవారి విగ్రహాలను ప్రభలపై కూర్చుండబెట్టి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. కనకయ్య కొట్టాలలోని కోదండ రామాలయంలో జరిగే రాముల వారి కళ్యాణ వేడుకల్లో టిడిపి నంద్యాల ఇన్‌జార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి నందికొట్కూరు ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శ్రీరాముడి ఆశీస్సులు అందరిపై ఉండాలని, అన్ని పనుల్లో మార్గదర్శకంగా నిలవాని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, మార్కెట్ యార్డు చైర్మెన్ వీరం ప్రసాదరెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాదజరెడ్డి, కడియం సురేష్ యాదవ్, సంపత్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆప్కాస్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**–మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్‌కు వినతి**



**నంద్యాల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణంలో ఆప్కాస్‌లో పనిచేస్తున్న వాటర్‌వర్క్స్, స్ట్రీట్‌లైటింగ్, ఆఫీస్‌స్టాప్, పంప్ హౌస్‌వర్కర్స్, వాల్ ఆపరేటర్స్, డిస్ట్రిబ్యూషన్ వర్కర్స్ మొత్తం 268 మంది కార్మికులు రెగ్యులర్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర మైనార్టీ, సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ సమస్యను మున్సిపల్‌శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కె.మహమ్మద్‌గౌస్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు బాలదుర్గ, యూనియన్ నాయకులు సతీష్, చిన్నస్వామి, శ్రీనివాసులు, శివరాం,శంకర్, గోపాల్, హరిక్రిష్ణ, శంకర్, నరసింహ, జమ్ములయ్య, ప్రసాద్, వెంకటేష్‌లు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, మహమ్మద్‌గౌస్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆప్కాస్‌ను రద్దుచేయాలని మంత్రివర్గం ఇటీవల నిర్ణయించిందన్నారు. ఆప్కాస్‌రద్దు చేస్తే ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించకుండ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్‌చేసి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఇటీవల మున్సిపాల్టీలో పనిచేస్తూ చనిపోయిన తులసిరామ్, మధు, బసవయ్య, రాజశేఖర్‌లకు సంబంధించి వారి కుటుంబంలో ఎవరో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వశాఖల తరహాలోనే మున్సిపాల్టీలో పనిచేస్తున్న వారికి 62సంవత్సరాల పదవీవిరమణ వయసు పెంచాలన్నారు. పదవీవిరమణ బెనిఫిట్స్‌ను కల్పించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో 22రోజుల సమ్మెకాలంలోచేసుకున్న జిఓలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఆప్కాస్ రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం చేస్తే ప్రైవేట్ ఏజన్సీల ప్రమేయం లేకుండ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

## ఇంటిపైకప్పు కూలీ వ్యక్తి మృతి

**నంద్యాల, ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల పట్టణంలోని అంజుమన్ వీదిలో శనివారము అర్ధరాత్రి ఇంటిపైకప్పుమీద ఉన్న గోడ కింద పడి షేక్ రఫీఅహమ్మద్ (52) మృతి చెందాడుశనివారము రాత్రి ప్రథమ చికిత్స కేంద్రము వద్ద అందరు కలిసి మాట్లాడుతుండా పై బాగాన ఉన్న గోడ కప్పఫేక్ రఫీ అహమ్మద్ పై పడటముతో తలకు బలమైన గాయాలు అయ్యాయి దీనితో హుటా హుటిన అసుపత్రికి తరలించే లోగా మృతి చెందాడని బందువులు చెప్పారు.

## ఆరోపణలు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం

**– టిడిపి నేతలకు నగర మేయర్ బి వై రామయ్య సవాల్**



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

ఆరోపణలు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని టిడిపి నేతలకు కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య సవాల్ విసిరారు. అప్పు తీసుకుంటే అవినీతి అంటారా, అప్పుచే వ్యక్తి టిడిఆర్ అమ్మిచ్చినా, పొలం అమ్మిచ్చినా తమకేం అవసరం? ప్రలోభాలకు లొంగలేదనేగా ఈ నిరాధారమైన ఆరోపణలు అని నగర మేయర్ బి వై రామయ్య టిడిపి నాయకులపై మండిపడ్డారు. ఈసందర్భంగా మేయర్‌పై ఆరోపణలను డిప్యూటి మేయర్లు, 14 మంది కార్పొరేటర్లు, వైసీపీ జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంలో ఉండి నిరాధార ఆరోపణలు చేయడం తగదు. గొర్రెలు, పందుల కన్నా హీనంగా కొందరు కార్పొరేటర్లు అమ్ముడుపోయారు. ప్రాణం ఉన్నంత వరకు వైయస్ జగన్‌తోనే ఉంటాం. వైయస్ జగన్ కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధం. రెడ్ బుక్ రాజ్యాంగానికి భయపడేది లేదు. వచ్చేది మా ప్రభుత్వమే వచ్చాక ఏవరిని వదలిపెట్టం. కేవలం లొంగలేదని బీసీ నేతను టార్గెట్ చేశారు. ప్రస్తుతం టిడిపి స్కాములు, అక్రమాలు మాఫియా ప్రజలు గమనిస్తున్నారు. 60 ఏళ్ళ రాజకీయ జీవితంలో రెండు ప్లాట్లు కొనడం తప్పా? టిడిఆర్ బాండ్ల జారీలో అక్రమాలు జరిగితే తమకేం సంబంధం?

## ముందస్తు పన్ను చెల్లింపుపై 5 శాతం రాయితీ

**– నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు**

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**



నగరంలో ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి 5శాతం రాయితీ పొందాలని నగర ప్రజలకు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భవనాలు, ఖాళీ స్థలం పన్నులను ఈనెల 30లోగ చెల్లిస్తే 5శాతం పన్ను రాయితీ వర్తిస్తుందని మే నుండి ఎటువంటి రాయితీ వర్తించదని పేర్కొన్నారు. నగర కార్యాలయంలో, మీ సేవా, అన్‌లైన్ కేంద్రాల్లో, స్థానిక సచివాలయాల్లో పన్నులు చెల్లించవచ్చని నగర ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని నగదు ఆదా చేసుకోవాలని సూచించారు. ఆదివారం మధ్యాహ్నం నుండి నూతన ఆర్థిక సంవత్సర పన్ను డిమాండ్ జనరేట్ అవుతుందని పన్నులు చెల్లిస్తేనే నగరాభివృద్ధి మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుందని కమిషనర్ ఉద్ఘాటించారు.

# అస్వస్థత కాదు..ఆత్మహత్యయత్నం..!

**– అప్పుల బాధతోనే కుటుంబమంతా ఆత్మహత్యయత్నం**

**– కర్నూలులో చికిత్స పొందుతున్న సోమేశ్వర్‌రావు కుటుంబసభ్యుల ఆరోగ్యపరిస్థితిని తెలుసుకుంటున్న ఎంపీడిఓ, తహశీల్దార్**



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో అప్పుల బాధతో సోమేశ్వరుడు కుటుంబంతో కలిసి ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డారు. వివరాల మేరకు బుధవారం రాత్రి సోమేశ్వరుడు కూల్‌డ్రింక్స్ జీరాలో గడ్డిమందు కలిపి కుటుంబ సభ్యులకు ఇచ్చి తను సేవించాడు. అర్ధరాత్రి వామ్‌థిగ్స్‌కావడంతో గురు వారం చుట్టుపక్కల వారు గ్రామంలోని ఆశా వర్కర్‌కు సమాచారం ఇచ్చి వారిని పాములపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పంపించారు. ఆరోగ్యకేంద్రం నందు చికిత్స అందించి ఇంటికి పంపారు. శుక్రవారం ఉదయం మళ్లీ సోమేశ్వర కుటుంబ సభ్యులకు గొంతువాపు, నాలుక తిమ్మిరి రావడంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ రక్తపరీక్షలు చేసి రక్తంలో ఏదో విషం కలిసినట్లు నిర్ధారించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స అందిస్తు డాక్టర్స్‌కు అనుమానాలు రావడంతో సోమేశ్వరుని గట్టిగా ఏం తిన్నారు. ఏం సేవించారని గట్టిగా అడగ్గా అప్పటికి సోమేశ్వరుడు చెప్పకపో వడంతో సోమేశ్వరుని బంధువులు, చిన్నపిల్లల వారి భవిష్యత్తు గురించి చెప్పి గట్టిగా అడగడంతో కూల్‌డ్రింక్స్‌లో గడ్డిమందు కలిపి సేవించినట్లు తెలి పారు. వెంటనే డాక్టర్లు గడ్డిమందుకు సంబంధించిన చికిత్స ప్రారంభించి కుటుంబ సభ్యులందరికి డయాల్‌సిస్ చేస్తున్నారు.

**అప్పుల బాధతోనే ఆత్మహత్యయత్నం:** సోమేశ్వరుడు దాదాపు 10 ఎకరాలు కౌలుకు తీసుకొని వివిధ పంటలు సాగుచేస్తున్నారు. సరైన పంటలు రాక, గిట్టుబాటు ధరలు లేక దాదాపుగా రూ.10 నుంచి 15 లక్షల వరకు అప్పు ఉండడంతో మనస్థాపానికి గురై తాముపోతే కుటుంబానికి దిక్కెవ్వరని కూల్‌డ్రింక్స్‌లో గడ్డి మందు కలిపి సేవించారు.

**ఎంపీడిఓ, తహశీల్దార్ పరామర్శ:** విషయం తెలుసుకున్న ఎంపీడిఓ చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సోమేశ్వర్‌రావు కుటుంబ సభ్యులందరిని పరామర్శించి పరిస్థితిని డాక్టర్స్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు తెలపనున్నట్లు వారు తెలిపారు.

**సోమేశ్వర్‌రావు చెప్పిన స్టేట్‌మెంట్‌పై దర్యాప్తు:** సోమేశ్వర్‌రావు అప్పులబాధతో గడ్డిమందు సేవించామని చెప్పిన స్టేట్‌మెంట్‌పై పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అకాల వర్షానికి నష్టపోయిన మామిడి కౌలు రైతు

**: కోతకు వచ్చిన సమయంలో .. నేలకొరిగిన చెట్లు**

**: ఆవేదన వ్యక్తం చేసిన కౌలు రైతు**



**ఆత్మకూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**



గత మూడు రోజుల నుంచి గాలి వాన బీభత్సవానికి అకాల వర్షానికి రైతన్నల పంటలకు నష్టం వాటిల్లుతూనే ఉంది కోతకు వచ్చే సమయంలో వరుణదేవుడు కౌలు రైతులపై కనికరం చూపలేదు వర్షం పేరుతో... రైతన్నలకు చివరకు కన్నీటి కష్టాలు మిగులుతున్నాయి ఆదివారం కురిసిన అకాల వర్షానికి కురుకుంద గ్రామ సమీపంలోని ఆత్మకూరు పట్టణానికి చెందిన మిట్ట కందల మహబూతుల అనే మామిడి కౌలు రైతు కు దాదాపుగా రూ 3 లక్షలు మామిడి పంట నష్టం వాటిలిందని తమ ఆవేదన వ్యక్తం చేశాడు కోతకొచ్చే సమయంలో అకాల వర్షానికి పెద్ద పెద్ద మామిడి చెట్లు మామిడికాయలు పిందెలు నేలపాలు అయ్యాయని తెలిపారు పూత దశ నుంచి ఇప్పటివరకు దాదాపుగా 3 లక్షలు నష్టం వాటిల్లిందని ఆ నష్టాన్ని ప్రభుత్వమే ఆర్థిక సహాయం అందించే విధంగా చొరవ తీసుకోవాలని కౌలు రైతు మిట్ట కందల మహబూబ్దుల్లా విలేకరుల ముందు వాపోయారు

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్06, ప్రభాతవార్త**



లోక కల్యాణం కోసం మూల నక్షత్రాన్ని పురస్కరించుకోని దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## తరగతుల విలీనాన్ని ఆపాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



**నందికొట్కూరు,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:**

పాఠశాలలో 3,4,5, తరగతుల విలీనాన్ని వెంటనే ఆపాలని అలాగే 1నుంచి 5 తరగతులు ఉండే పాఠశాలలను కొనసాగించాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఆదివారం నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్యను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి ముర్తుజావలి మాట్లాడుతు 117 జీవో ఉత్తర్వులు రద్దు చేస్తున్నట్లుగా జనవరి 9న పాఠశాలల విద్యాశాఖ కమీషనర్ మెమో ఉత్తర్వులు విడుదల చేశారని, తల్లిదండ్రుల పూర్తిస్థాయి ఆమోదంతోనే మార్పులు చేపడుతామని చెప్పినప్పటికి క్షేత్రస్థాయిలో డ్రాఫ్ట్ ఉత్తర్వులు అమలు చేస్తున్న తీరు ఆందోళనకరంగా ఉందని వారు తెలిపారు. ఇచ్చిన డ్రాఫ్టుకు పూర్తి భిన్నంగా 3,4,5, తరగతుల పిల్లలను ఇతర ప్రాథమిక పాఠశాలలకు మ్యాపింగ్ చేయాలని పై అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, ఇప్పటికే 10 వేలకు పైగా సింగల్ టీచరు పాఠశాలలు ఉన్నాయన్నారు. ఈ దెబ్బతో సింగల్ టీచరు పాఠశాలలు 20 వేలకు పైగానే ఏర్పడుతాయని, నేషనల్ హైవేలు,నదులు, కాల్వలు, రైల్వేట్రాక్‌లు అటంకంగా ఉన్నచోట కూడా వాటిని పరిగణంలోకి తీసుకోకుండా మ్యాపింగ్ చేస్తున్నారన్నారు. ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ను నియమించాలని డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి హైస్కూలుకు ఒక ప్రధానోపాధ్యాయుడి పోస్టును, పీఈటి, పోస్టును మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో ఘగా శ్రీరామనవిమి వేడుకలు పాల్గొన్న జర్జి

**నంద్యాల, ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి**

శ్రీరామనవిమి పండుగను పురస్కరించుకుని మహానందిలో వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ వేడుకల్లో నంద్యాల మూడవ అదనపు జర్జి పి.వాసు దంపతులు పాల్గొని పూజలు చేశారు భద్రాదిలో శ్రీరాముల కళ్యాణ సమయానికి అన్ని చోట్ల శ్రీరాముల కళ్యాణ వేడుకలు చెప్పారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో సీతారాముల కళ్యాణవేడుకలు నిర్వహించారు. కోవెలకుంట్ల మండలంలోనిగుల్లదుర్తి సీతారామ అశ్రమయంలో ఈ వేడుకలు కనుల పండుగగా చేపట్టారు. అనంతరము భక్తులకు పానకము అందించారు.